
మత్స్యకారుల ప్రగతే లక్ష్యం

వచ్చే ఏడాది నుంచి కొరమీను విడుదల

పుల్కల్, న్యూస్‌టుడే: మత్స్యకారుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచి, వారి జీవన ప్రమాణాలను పెంచడానికి వచ్చే సంవత్సరం నుంచి నీటి వనరుల్లో కొరమీను చేపపిల్లలను విడుదల చేస్తామంటూ రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జలవనరుల్లో చేపపిల్లలను విడుదల చేసే కార్యక్రమానికి ఈ ఏడాది సింగూరు ప్రాజెక్టు నుంచి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా బుధవారం ఆయన తొమ్మిది లక్షల చేపపిల్లలను వదిలారు. అనంతరం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో... ప్రతియేటా బొచ్చ, రోహు, మ్రిగాల రకాలను మాత్రమే వదులుతుండటంతో మత్స్యకారులకు ఆర్థికంగా సరైన ఫలితాలు లభించడంలేదని మంత్రి దృష్టికి స్థానిక ఎమ్మెల్యే బాబూమోహన్ తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ... సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని, వచ్చే ఏడాది నుంచి కొరమీను



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌యాదవ్, వేదికపై ఎమ్మెల్యే బాబూమోహన్ తదితరులు

పిల్లలను విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా సింగూరు ప్రాజెక్టుతో పాటు దాని ద్వారా నీటిని నింపుతున్న చెరువుల్లోకి కావాల్సినన్ని విడుదల చేస్తామన్నారు. రొయ్యల పెంపకాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం రొయ్యల పిల్లలను సైతం ఇస్తోందన్నారు. కేజ్ కల్చర్‌ను అభివృద్ధి ...మిగతా 7లో

ఈనాడు
మెదక్
గురువారం 31 ఆగస్టు 2017
16 పేజీలు

శివ్వంపేట మండలం గోమారంలోని వసతిగృహం నిర్వహణ లేక, రంగులు వేయక పోవడంతో రూపు కోల్పోయింది. వర్షం నీటివల్ల గోడలపై పాచి పేరుకుపోయింది.

వసతిగృహం.. కళావిహీనం!

- కనీసం రంగులకు దిక్కు లేదు
- బీసీ హాస్టళ్ల భవనాలు అధ్వానం
- మరమ్మతులు అవశ్యం



నర్సాపూర్ వసతిగృహం తలుపుల తీరు..

హవేలిఘణపూర్ మండలం బూర్గుపల్లిలోని బీసీ బాలుర వసతిగృహం నిర్మించినపుడు వేసిన రంగులే తప్ప మళ్లీ ఇంతవరకు వేయలేదు. దీంతో భవనం అధ్వానంగా మారింది. పాకురు పేరుకుపోవడంతో బోర్డు కూడా కనిపించకుండా ఉంది.

న్యూస్‌టుడే ప్రత్యేక పరిశీలన

విద్యారంగం అభివృద్ధిలో భాగంగా సర్కారు కొత్తగా గురుకుల పాఠశాలలు, కళాశాలలు నెలకొల్పుతోంది. కోట్లాది రూపాయలు వెచ్చించి అన్ని హంగులతో సొంత భవనాలు నిర్మింపజేస్తోంది. కార్పొరేట్ విద్యాసంస్థల మాదిరిగా కళకళలాడుతూ విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. ఇది నాణానికి ఒకవైపు... మరోవైపు పేద విద్యార్థుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన వెనుకబడిన వసతిగృహాలు నిర్వహణ కొరవడి అధ్వానంగా మారాయి. సరైన మౌలిక వసతులు లేక విద్యార్థులు నిత్యం అవస్థలు పడుతున్నారు. కనీసం భవనాలకు రంగులు వేయించలేని దుస్థితి. ఇక గోడలు బీటలు వారి, తలుపులు, కిటికీలు పాడై, పాకురు పేరుకుపోయి దారుణంగా మారాయి. వాటిల్లోనే వందలాది మంది విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు.

న్యూస్‌టుడే, మెదక్, నర్సాపూర్

జిల్లాలోని 20 మండలాల పరిధిలో వెనుకబడిన తరగతుల(బీసీ) వసతిగృహాలు 24 ఉన్నాయి. అందులో 20 పాఠశాల విద్యార్థులవి కాగా.. నాలుగు కళాశాల వసతిగృహాలు. అన్నింటిలో కలిపి 2,100 మంది వసతి పొందుతున్నారు. అత్యధిక భవనాలు అసౌకర్యాలకు నెలవుగా మారాయి. జిల్లాలోని చాలా వసతిగృహాలు పదేళ్ల క్రితం నిర్మించినవే. నిర్వహణ సరిగ్గా లేకపోవడం వల్ల భవనాలు దెబ్బతిన్నాయి. పాఠశాలకు వెళ్లినపుడు మినహా మిగితా సమయమంతా విద్యార్థులు వసతిగృహంలోనే ఉంటారు. నిర్దేశిత మెనూ ప్రకారం పోషకాహారం అందించడం ఎంత ముఖ్యమో, ఆరోగ్యకరమైన వాతావరణం అంతే ప్రధానం. అందువల్ల తగిన వసతులతోపాటు, భోజనం చేసే.. చదువుకునే, నిద్రించే ...మిగతా 7లో

రూ.35.85 లక్షలతో పనులు

వసతిగృహాల్లో సౌకర్యాల కొరత ఉన్న విషయాన్ని ఆశాఖ అధికారులు కలెక్టర్ భారతి హొళికెరి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి అత్యవసర నిధి నుంచి రూ.35.85 లక్షలు మంజూరు చేశారు. కలెక్టర్ సూచనకు అనుగుణంగా స్నానాల గదులు, మరుగుదొడ్లు, తాగునీటి వసతి కల్పన, దోమలు రాకుండా కిటికీలకు జాలీ ఏర్పాటుకోసం ఈ నిధులు కేటాయించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రస్తుతం ఈ పనులు ప్రగతిలో ఉన్నాయి. అయితే శిథిలావస్థకు చేరి.. బీటలు వారి, పెచ్చులూడిన భవనాల మరమ్మతులకు, రూపుకోల్పోయిన భవనాలకు రంగులు వేయించేందుకు అవసరమైన నిధులు మంజూరు కాకపోవడం వల్ల విద్యార్థులకు ఇబ్బందులు తప్పని పరిస్థితి నెలకొంది. నిర్వహణ, రంగులు వేయించేందుకు ఒక్కో వసతిగృహానికి రూ.1.50లక్షలు అవసరం అవుతాయని అంచనా. చిన్నమొత్తమే అయినా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ నిధులు మంజూరు చేయకపోవడం గమనార్హం.

తొలిరోజు ఆసక్తిగా పరిశీలన

డిగ్రీ కళాశాల సందర్శనలో న్యాక్ బృందం

విభాగాల వారీగా ఆరా

సిద్దిపేట టౌన్, న్యూస్‌టుడే: సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తొలిరోజు న్యాక్ బృందం సందర్శన ఆసక్తిగా.. ఉత్సాహంగా సాగింది. కళాశాలకు న్యాక్ పునః గుర్తింపులో భాగంగా గ్రేడ్ ఇవ్వనున్న నేపథ్యంలో వారి పర్యటనకు ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుత, పూర్వ విద్యార్థులు, అధ్యాపక బృందం.. ఆద్యంతం రెట్టించిన ఉత్సాహంతో తమవంతు బాధ్యతలను నిర్వర్తించారు. న్యాక్ పీర్ టీమ్ ఛైర్మన్, యూపీలోని చౌదరి చరణ్‌సింగ్ విశ్వవిద్యాలయం వీసీ ప్రొ.ఎన్‌కే తనేజా, సమన్వయకర్త, తమిళనాడు రాష్ట్రం జయరాజ్ అన్నపకీయం మహిళా కళాశాల ప్రిన్సిపల్ డా.టి.నిర్మల కళాశాలలోని వివిధ విభాగాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా విభాగాల్లో రికార్డులు, బోధన, అభ్యసన తీరు, పరిశోధన అంశాలు, విద్యార్థుల విజ్ఞాన వికాసానికి చేపట్టిన కార్యక్రమాలపై ఆరా తీశారు. తొలుత ...మిగతా 7లో



కళాశాల గ్రంథాలయం తీరును తెలుసుకుంటున్న న్యాక్ బృందం ఛైర్మన్ తనేజా, సమన్వయకర్త డా.నిర్మల

ఎండుతున్న తరుణం..

వానతో జీవం!

జిల్లాలో 80 శాతం విస్తీర్ణంలో పంటల సాగు

న్యూస్‌టుడే, మెదక్

కాస్త ఆలస్యంగా అయినా జిల్లా రైతులపై వరుణుడు కరుణ చూపాడు. వానలు లేక వనరులు వెలవెలబోతుండటంతో సాగు చేసిన పంటల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మొక్కజొన్న పంట 70 శాతానికి పైగా దెబ్బతినగా.. వరి, పత్తి తదితర పంటలు ఎండుముఖం పట్టాయి. పక్షం రోజులకు పైగా వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో ఇక ఈ సీజన్‌లో పంటల పరిస్థితి అంతే అనుకుంటున్న తరుణంలో భారీ వర్షాలు కురిశాయి. గత మూడు, నాలుగు రోజులుగా కురుస్తున్న వానలతో పంటలకు మళ్లీ ప్రాణం పోశాయి. గతేడాది వర్షాభావ పరిస్థితులు నెలకొని సాగుకు ...మిగతా 7లో



ఎదుగుతున్న వరి పైరు

ఎదుగుదల సమయంలో..

పంటల ఎదుగుదలకు నీటి తడులు అవసరమైన ఆగస్టు నెలారంభం నుంచి జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు కొన్నాయి. మధ్యలో ఒకటి, రెండు సార్లు అదీ కొన్ని ప్రాంతాల్లో మాత్రమే ఓ మోస్తరు వర్షం కురిసింది. నీటి ఎద్దడి కారణంగా మొక్కజొన్న చాలా వరకు దెబ్బతినగా, బోర్ల కింద సాగుచేసిన వరి నీటి పొలాలు నీటి తడులు అందక బీటలు వారాయి. పత్తిపంట సైతం నీటి ఎద్దడిని ఎదుర్కొంది. ఈ తరుణంలో మూడు రోజుల పాటు దాదాపు జిల్లా అంతటా భారీ వర్షాలు కురిసి ఎండుతున్న పంటలకు ఊపిరిపోశాయి. ఆలస్యంగా సాగుచేసిన మొక్కజొన్న పంటకు, బోర్ల కింద సాగుచేసిన వరి పైర్లకు ఈ వర్షం ఎంతో మేలు చేసింది. చెరువుల్లో కూడా కొంతమేర నీరు చేరడం వల్ల బోర్లలో మట్టాలు పెరిగేందుకు అవకాశం ఏర్పడిందని రైతులు చెబుతున్నారు.

వృద్ధుడి ఆత్మహత్య

రామాయంపేట: ఉరేసుకుని వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన నిజాంపేట మండల పరిధిలోని రజాక్‌పల్లిలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన ఒడ్డె మహంకాళీ(65) చిన్న కుమారుడు ఇటీవల మృతిచెందాడు. ఈ క్రమంలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మహంకాళీ మనస్తాపానికి గురై పొలం వద్ద చింత చెట్టుకు ఉరివేసుకుని ఆత్యహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఉరేసుకుని యువకుడు...

నాగల్‌గిద్ద: కుటుంబ కలహాలతో ఓ యువకుడు చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన నాగల్‌గిద్ద మండల పరిధిలోని ఔదత్‌పూర్‌లో బుధవారం చోటుచేసుకుంది. నాగల్‌గిద్ద ఎస్సై సందీప్, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... ఔదత్‌పూర్ గ్రామానికి చెందిన పవార్ నారాయణ(24)కు ఏడాది కిందట నారాయణఖేడ్ మండలం మాధ్వార్ తండాకు చెందిన మీరాబాయితో వివాహం జరిగింది. ఇటీవల నారాయణ మరో మహిళతో సన్నిహితంగా ఉంటూ.. ఆమెతో వివాహానికి ఏర్పాట్లు చేసుకున్నాడు. అది కుటుంబ సభ్యులకు తెలియడంతో వారు మంగళవారం నాగల్‌గిద్ద పోలీసులకు ఆశ్రయించారు. దీంతో మనస్తాపానికి గురైన నారాయణ బుధవారం శివారులోని చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. నారాయణ తల్లి సోనిబాయి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

మరో ఘటనలో వివాహిత ..

జహీరాబాద్ అర్బన్: బాల్యంలో తల్లిదండ్రులు మరణించిన తనను చేరదీసి పోషించి పెళ్లిచేసిన బాబాయి బస్వరాజు మృతితో మనస్తాపానికి గురైన వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపారు. పట్టణంలోని శ్రీరాం వీధికి చెందిన సంధ్యారాణి(24) మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు. మృతురాలికి రెండేళ్ల కుమారుడు, భర్త ఉన్నారని, మేనత్త జయశ్రీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం అనంతరం మృతదేహన్ని కుటుంబీకులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

పాత పింఛను విధానం పునరుద్ధరించాలి

మెదక్: ఉద్యోగులకు నష్టం కలిగించే సీపీఎస్ రద్దు చేసి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని ఆలిండియా బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘ్(ఏఐబీఈఎస్ఎస్) జిల్లా కన్వీనర్ చాందిరాం డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ర.భ.శాఖ అతిథిగృహంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ రద్దు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబరు 1న తలపెట్టిన సామూహిక సెలవుకు తమ సంఘం సంపూర్ణ మద్దతిస్తోందని ప్రకటించారు. బంజారా ఉద్యోగులంతా సెలవు పెట్టి కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలో పాల్గొనాలని తీర్మానించినట్లు చెప్పారు. ఏఐబీఈఎస్ఎస్ జిల్లా కోకన్వీనర్ సామ్యానాయక్ మాట్లాడుతూ సీపీఎస్ విధానంతో ఉద్యోగులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా సాచివేత ధోరణి విడనాడి సీపీఎస్ విధానం రద్దుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం బాధ్యులు కిషన్, రథన్, హీరాలాల్, చరన్, రవి, సత్యనారాయణ, సుభాష్, శంకర్, లోక్యానాయక్, గోపాల్, దేవ్లా, గణేష్ పాల్గొన్నారు.

రామాయంపేట: సెప్టెంబరు 1న చేపట్టబోయే సామూహిక సెలవును విజయవంతం చేయాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రణీద్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ఉపాధ్యాయ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. 2004 సెప్టెంబరు 1 నుంచి అమలులోకి వచ్చిన సీపీఎస్ విధానం వల్ల రాష్ట్రంలో 1.25 లక్షల మంది ఉద్యోగులు అభద్రత భావంతో ఉన్నారని, వారి కుటుంబాల భవిష్యత్తుకు భరోసా లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సీపీఎస్ రద్దు చేసి 1980 నాటి పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రామాయంపేట, నిజాంపేట అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్‌గౌడ్, నవీన్‌రత్నాకర్, వినయ్‌కుమార్, హరిప్రసాద్, రషీద్, కర్ణాకర్, నాగేందర్, శ్రీకాంత్, శేఖర్, సంతోష్, స్వామి తదితరులు ఉన్నారు.



ఆర్డీవో కార్యాలయం ఎదుట ఉద్యోగుల ఆందోళన

ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా

మెదక్ కలెక్టరేట్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్‌తో టీఎన్జీవో ఆధ్వర్యంలో బుధవారం మెదక్‌లో నిరసన తెలిపారు. స్థానిక సంఘం కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా టీఎన్జీవో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంరావు మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేయాలని ఉద్యోగ సంఘాలు ఆందోళన చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, దీంతో ఉద్యమాలకు సిద్ధమైనట్లు పేర్కొన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాతపింఛన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్డీవో నగేశ్‌కు వినతిపత్రం అందజేశారు. సమావేశంలో టీఎన్జీవో ఉమ్మడి మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు హరిబాబు, ఉమ్మడి జిల్లా నీటిపారుదల సంఘం అధ్యక్షులు నరేందర్, టీఎన్జీవో జిల్లా కో-కన్వీనర్ భూపాల్‌రెడ్డి, బాధ్యులు ప్రభాకర్‌శర్మ, మీనా, అనురాధ, రాధ, సుజాత, జ్యోతి, జబ్బరుల్లా, అశోక్‌రెడ్డి, సునీల్, ప్రభాకర్‌శర్మ, శేఖర్, దుర్గయ్య, మహేశ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

ములుగు: రాజీవ్ రహదారిపై బుధవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ములుగు గ్రామానికి చెందిన మహ్మద్ ఖాసిం(50) ములుగు స్టేజీ వద్ద రోడ్డు దాటుతున్నాడు. ఇదే సమయంలో గజ్వేల్ వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న ద్విచక్రవాహనం అతివేగంగా వచ్చి ఢీకొంది. తీవ్రంగా గాయపడిన ఖాసింను ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. ద్విచక్రవాహనంపై ఉన్న శామీర్‌పేట మండలం కొత్తూరుకు చెందిన యాదగిరితో పాటు మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఖాసిం మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని, కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ములుగు ఎస్సై శ్రీశైలం తెలిపారు.

వారంలో 4 ప్రమాదాలు..

గత వారం రోజుల్లో ములుగు స్టేజీ వద్ద నాలుగు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. వేగ నియంత్రికలు లేకపోవడం వల్లే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహించిన గ్రామస్థులు రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అధికారులు వెంటనే ఇక్కడ వేగ నియంత్రికలు ఏర్పాటుచేసి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు జోక్యం చేసుకుని గ్రామస్థులతో మాట్లాడి రాస్తారోకో విరమింపజేశారు.

విద్యుదాఘాతంతో వృద్ధుడి మృతి

హవేలిఘణపూర్: విద్యుదాఘాతంతో ఓ వృద్ధుడు మృతిచెందిన ఘటన మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఘణపూర్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన డాకి మల్లయ్య(65) పొలంలో ఉన్న బోరుమోటారు స్టార్టరు ఆన్ చేసే క్రమంలో విద్యుదాఘాతానికి గురయ్యారు. అక్కడే ఉన్నవారు గమనించి వెంటనే మెదక్ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందారు. మల్లయ్య కొడుకు రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

గడ్డపోతారం పారిశ్రామికవాడలో...

గడ్డపోతారం, జిన్నారం: గడ్డపోతారం పారిశ్రామికవాడలోని ఓ రసాయన పరిశ్రమలో విద్యుదాఘాతంతో వెల్డర్ మృతి చెందినట్లు ఐడీఏ బొల్లారం ఎస్సై సాయిరాం తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన జోగిందర్ ప్రసాద్ గుప్త (49) మూర్తి అనే గుత్తేదారు వద్ద వెల్డర్‌గా పని చేస్తున్నాడు. విధుల్లో భాగంగా బుధవారం ఉదయం వెల్డింగ్ చేస్తుండగా ఇనుప బీమ్‌కు విద్యుత్తు సరఫరా అయినట్లు తెలిపారు. దీనిని గుర్తించిన పరిశ్రమ వర్గాలు బాధితున్ని సురారంలోని మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి..

పటాన్‌చెరు అర్బన్: గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన ఇది. పటాన్‌చెరు ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. సీఐ ప్రభాకర్ కథనం ప్రకారం.. పటాన్‌చెరు మండలం ముత్తంగికి చెందిన మోహన్‌రెడ్డి (52) అతని బంధువు అయిన భూపాల్‌రెడ్డి కలిసి పటాన్‌చెరు నుంచి ముత్తంగి గ్రామానికి ద్విచక్రవాహనంపై మంగళవారం రాత్రి వెళుతున్నారు. పోచారం కూడలి దాటాక జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొంది. దీంతో ద్విచక్రవాహనాన్ని నడుపుతున్న మోహన్‌రెడ్డికి తలకు బలమైన గాయాలు కావడంతో మృతి చెందారు. భూపాల్‌రెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి.

3.60 కోట్ల చేప పిల్లల పంపిణీ

లక్ష్యాన్ని వివరించిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సంగారెడ్డి అర్బన్: గతంలో ఎన్నడూ లేని విధంగా చేతి వృత్తులకు అధికంగా నిధుల కేటాయింపులు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందని మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం సంగారెడ్డి జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన జడ్పీ అధ్యక్షురాలు రాజమణి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌తో కలిసి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా రెండో విడతలో భాగంగా 3.60 కోట్ల చేప పిల్లలను పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. చేప పిల్లలను వదిలే లెక్కింపు తప్పనిసరి అని.. వీడియో రికార్డింగ్ చేయాలని, రాజీపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. గొర్రెల పంపిణీ కార్యక్రమం దేశంలో ఎక్కడా అమల్లో లేదని చెప్పారు. త్వరలో నియోజకవర్గానికి ఒక్కటి చొప్పున సంచార వాహనాలు మంజూరు చేస్తామని, వీటిద్వారా పశువులకు మెరుగైన వైద్యం అందించనున్నట్టు తెలిపారు. ప్రతి పక్షాలు అభివృద్ధిని చూసి ఓర్వలేక అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. సంగారెడ్డి పట్టణానికి మత్స్య శాఖ తరఫున మార్కెట్ సదుపాయం కోసం రూ.50 లక్షలు, సదాశివపేటలో మార్కెట్ సదుపాయానికి రూ. 25లక్షలు మంజూరు అయ్యాయని వివరించారు. మత్స్యశాఖ మంత్రి శ్రీనివాస్‌యాదవ్‌ను జడ్పీ అధ్యక్షురాలు రాజమణి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెరాస కంది, సంగారెడ్డి మండలాల పార్టీ అధ్యక్షులు చిల్వేరి ప్రభాకర్, బైండ్ల అశోక్, పట్టణ అధ్యక్షుడు ఆర్. వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి పెరుమాళ్ల నర్సింలు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కాసాల రాంరెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ జి.శ్రీహరి, బి.రవి, లియాఖత్ అలీ, కసిని విజయ్‌కుమార్, శాగని హరికిషన్, కె.వి.శ్రీనివాస్‌చారి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్ యాదవ్

PUBLIC NOTICE

The general public are hereby informed that our client intends to mortgage the dry agricultural land admeasuring Acre 1-07 Guntas, in survey number 409/A, Acre1-07 Guntas, in survey number 409/A2, Acre1-07 Guntas, in survey number 409/A3, Acre 0-39 Guntas, in survey number 415 A/A, Acre 0-39 Guntas, in survey number 415/ A, Acre 2-34 Guntas, in survey number 416/B (0-38), 416/B1 (0-38) and 416/B2 (0-38), Ac.1-20 Gts, in survey number 417, Acre 2-22 Guntas, in survey number 418/A (0-34), 418/B (0-34), 418/C (0-34), Acre 2-22 Guntas, in survey number 419/A (0-28), 419/B (0-27), 419/B1 (0-27), 419/B (0-20), Acre 0-28 Guntas, in survey number 423/A (0-09), 423 /B (0-09), 423/C (0-10), Acre 5-11 Guntas, in survey number 509/C (1-29), 509/D (1-31), 509/D1 (1-31), Acre 1-26 Guntas, in survey number 510/B (0-22), 510/C (0-22), 510/D (0-22), 407/AA (1-06), 410/AA (1-00), 415/E (2-00), 510/U (3-00), 408/AA (0-30) and 409/E (1-30), total land admeasuring Acre 32-08 Guntas, situated at Sankhapoor Village, Shankarampet Mandal, Medak District, Telangana State (**"Schedule Property"**), from its owner i.e., M/s. Sharp Cleantech Infra Pvt Ltd (**"Owner"**). The said Owner represented that they are the absolute owner having unrestricted rights of alienation over the Schedule Property shows against their name, along with boundaries in the table below.

SCHEDULE PROPERTY

Survey No.	Extent (Acres–Guntas)	Boundaries			
		North	South	East	West
409/A 409/A2, 409/A3, 415 A/A 415/ A, 416/B; 416/B1; 416/B2. 417 418/A; 418/B; 418/C. 419/A; 419/B; 419/B1; 419/B. 423/A; 423 /B; 423/C. 509/C; 509/D; 509/D1; 510/B; 510/C; 510/D.	1-07 1-07 1-07 0-39 0-39 2-34 1-20 2-22 2-22 0-28 5-11 1-26	Part of survey number 416	Part of survey numbers 407 & 408 Land of Devender Reddy & Alli Thirumal Reddy	Sankapoor to Narsingi Road	**Part of survey numbers 509 & 510 and Railway Track**
407/AA	1-06	Part of survey number 416	Part of survey number 407	Part of survey number 406	Part of survey number 408
410/AA	1-00	Agricultural land of the vendee	Agricultural land of the vendor	Agricultural land of the vendee	Agricultural land of Gaddam Mallamma
415/E	2-00	Land of M/s. Sharp Cleantech Infra Pvt	Land of M/s. Sharp Cleantech Infra Pvt	Land of Parsa Sugunamma	Land of M/s.Sharp Cleantech Infra Pvt
510	2-00	Land of Mahindra Reddy	Narsingi Village	Land of Venkata Rao	Railway Line
510	1-00	Land of K.Rama Goud	Narsingi Shivaru	Land of Owner (Mangali Tirumalaiah)	Railway Line
408/AA 409/E	0-30 1-30	Land of M/s.Sharp Cleantech Infra Pvt Ltd	Agriculture land of A Thirmal Reddy	Land of M/s. Sharp Cleantech Infra Pvt Ltd	Land of M/s.Sharp Cleantech Infra Pvt Ltd

Any person or persons claiming to have any right, title, claim or interest of whatsoever nature in / in relation to the Schedule Property or any portion thereof or objections to the above transaction are hereby called upon to file their objections to the undersigned with supporting documents within fifteen (15) days from the date of this notice. If no such claims are received, it would be deemed that no person/s other than the Owners have any right, title, claim or interest in / over the Schedule Property, and that all subsisting rights, title, claims and/or interest in / over the Schedule Property will be deemed to have been waived.

Sd/-
T. Vijayakumar Reddy, Advocate, FOXMANDAL & ASSOCIATES, Solicitors & Advocates, 3rd Floor, Plot No. 1264, Road No.36, Jubilee Hills, Hyderabad - 500 033. Ph. No: 80084 47849, 040-2354 0218.

సిగ్నలందదు... సరకులివ్వరు..!

● నార్సింగి మండలం భీంరావుపల్లిలో ఇప్పటివరకు సిగ్నల్స్ రాక లబ్ధిదారులకు సరకులు ఇవ్వలేదు. దీంతో వారికి ఆగస్టు నెలకు సంబంధించి సరకులు అందడం ఇక కష్టం.

● నర్సాపూర్ మండలంలోని ఖాజిపేట, తుజాల్పూర్, రాంచంద్రాపూర్, మూసాపేట, బ్రాహ్మణపల్లి, నాగులపల్లి, మాడాపూర్, అహ్మద్‌నగర్, ఆవంచ గ్రామాల్లో సిగ్నల్స్ అందక ఎత్తయిన ప్రాంతంలో నిలబడి లబ్ధిదారులకు సరకులు ఇస్తున్నారు.

సాంకేతిక సమస్యలతో పనిచేయని ఈ-పోస్ ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులు



హవేలిఘణపూర్ సుల్తాన్‌పూర్‌లో సిగ్నల్స్ రాక బయట వేచి ఉన్న లబ్ధిదారులు



చేగుంట మండలం రుక్మాపూర్‌లో బస్టాండ్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న డీలర్

న్యూస్‌టుడే, మెదక్ కలెక్టరేట్, చేగుంట, తూప్రాన్, నర్సాపూర్ రూరల్

చౌకధర దుకాణాల్లో అక్రమాలను అరికట్టేందుకు ప్రవేశపెట్టిన ఈ-పోస్ విధానం బాలారిష్టాలు ఎదుర్కొంటోంది. డీలర్లకు సిమ్ కార్డులు అందజేయగా మారుమూల గ్రామాల్లో సిగ్నల్స్ అందక అవస్థలు పడుతున్నారు. సిగ్నల్స్ కోసం భవంతులపైకి ఎక్కడం లేదా... బస్టాండ్‌లలో... సిగ్నల్స్ వచ్చే చోటకు వెళ్లి సరకులు అందజేస్తుండడం గమనార్హం. డీలర్ల వెంట లబ్ధిదారులు వెళ్లాల్సి రావడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఈ-పోస్ విధానం ప్రారంభమైన కొద్దిరోజులకే సాంకేతిక సమస్య తలెత్తడంతో సరకులు అందక లబ్ధిదారులు నష్టపోవాల్సి వస్తోంది. సరకుల పంపిణీకి ఒకరోజే గడువు ఉండడంతో సిగ్నల్స్ రాని ప్రాంతాల్లో పంపిణీ ఇక కష్టమే. దీనిపై 'న్యూస్‌టుడే' పరిశీలన కథనం...

జిల్లాలోని ఇరవై మండలాల్లో 520 చౌకధరల దుకాణాలు ఉన్నాయి. ఆహార భద్రత కార్డులు 1,94,552, అంత్యోదయ 13,016, అన్నపూర్ణ 88 కార్డులు ఉండగా మొత్తం 2,07,656 మంది లబ్ధిదారులు ఉన్నారు. జిల్లాలో ప్రతి నెల 4,534 క్వింటాళ్ల బియ్యం, 2.16 లక్షల లీటర్ల కిరోసిన్ సరఫరా చేస్తున్నారు. ఈ-పోస్ యంత్రం నిర్వహణ కోసం ఐడియా కంపెనీకి సంబంధించిన సిమ్‌కార్డులు అందజేశారు. ఆగస్టు నెల నుంచి ఈ-పోస్ విధానాన్ని అమలు చేస్తున్నారు. ప్రతి నెల 1 నుంచి 25వ తేదీ వరకు సరకులు ఇవ్వాలి. తొలిసారిగా ఈ-పోస్ విధానం అమలు చేయడంతో ఈ నెల 30 వరకు పొడిగించారు. చాలాచోట్ల అంతర్జాలం సిగ్నల్స్ రాక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. జిల్లా కేంద్రం మెదక్‌లోనే ఐడియా సిగ్నల్స్ రాక డీలర్లు ఇబ్బందులు పడ్డారు. ఇక మారుమూల గ్రామాల్లో పరిస్థితి చెప్పనక్కరలేదు. సిగ్నల్స్ రాకపోవడంతో డీలర్లు ఆయా గ్రామాల్లో భవనాలపైకి ఎక్కడం లేదా సిగ్నల్స్ వచ్చేచోటుకు వెళ్లి యంత్రాన్ని వినియోగించాల్సి వస్తోంది. ఈ-పోస్ యంత్రంతో సరకులు తీసుకోకపోతే వచ్చేనెలలో తిరిగి పొందే అవకాశం ఉండదు. దీంతో లబ్ధిదారులు చౌకధర దుకాణాల వద్ద బారులు తీరుతున్నారు. ఆయాచోట్ల సిగ్నల్స్ వచ్చినా అంతర్జాల సేవలు మొరాయించడంతో ఆలస్యం అవుతోంది.

ఇదీ పరిస్థితి...

● చేగుంట మండలం రుక్మాపూర్‌లో సిగ్నల్స్ అందక డీలర్ దుకాణాన్ని చేగుంట-బోనాల రహదారిపై ఉన్న బస్ షెల్టర్‌లోకి మార్చారు. గ్రామస్థులు ఇక్కడకు వచ్చి వేలిముద్రలు వేసి వెళ్తున్నారు. బస్టాండ్‌లో వేలిముద్రలు తీసుకొని దుకాణంలో సరకులు అందజేస్తుండడం గమనార్హం.

● టేక్మాల్ మండలం బర్దీపూర్, కాద్లూర్‌లో అంతర్జాల సేవలు అందక డీలర్లు సరకులు ఇవ్వడంలో జాప్యం జరిగింది. వారు జియో కంపెనీకి చెందిన సిమ్‌కార్డును వేసుకొని వేలిముద్రలు తీసుకుంటున్నారు.

● పెద్దశంకరంపేట మండలం మూసాపేట, బూర్గుపల్లి, జుక్కల్ గ్రామాల్లో ఐడియా సేవలు అందక రేషన్ సరకులు ఇవ్వడంలో ఆలస్యం జరిగింది. డీలర్లు సిగ్నల్స్ ఉన్నచోటకు వెళ్లి లబ్ధిదారులకు బియ్యం అందజేశారు.

● రామాయంపేట పట్టణంలో మూడు చౌకధర దుకాణాలతో పాటు, నిజాంపేట మండలం నందిగామలో సిగ్నల్స్ అందడం లేదు. సదరు కంపెనీ సిగ్నల్స్ వచ్చేంతవరకు ఇటు డీలర్లు, అటు లబ్ధిదారులకు ఎదురుచూపులు తప్పడం లేదు.

● హవేలిఘణపూర్ మండల కేంద్రంతో పాటు సుల్తాన్‌పూర్‌లో సేవలు అందక లబ్ధిదారులు అవస్థలు పడ్డారు. పొద్దంతా పడిగాపులు కాసి నిరాశతో వెనుదిరిగారు.

● తూప్రాన్ మండలంలోని పలు గ్రామాల్లో ఐడియా 3జీ కార్డులు అందజేసినా ఇతర కంపెనీలకు చెందిన సిమ్‌కార్డులను వినియోగించి సరకులు అందజేస్తున్నారు.

● శివ్వంపేట, పాపన్నపేట, కౌడిపల్లి మండలాల్లో సైతం అంతర్జాల సేవలకు ఆటంకం ఏర్పడి సరకులు ఇవ్వడంలో జాప్యం జరుగుతోంది.

సిగ్నల్స్ ఉన్నచోటనే ఇవ్వాలి

– రేవతి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి

ఈ-పోస్ యంత్రం ద్వారా సరకులు ఇవ్వడానికి డీలర్లకు ఐడియా సిమ్‌కార్డులిచ్చాం. సిగ్నల్స్ రాని విషయం దృష్టికి వచ్చింది. ఆ ప్రాంతాల్లో ఆంటీనా, బూస్టర్‌లను ఏర్పాటు చేయిస్తున్నాం. గ్రామంలో సిగ్నల్ ఎక్కడ వస్తుందో అక్కడే ఇవ్వాలి. పలువురు డీలర్లు ఇతర కంపెనీ సిమ్‌కార్డును వినియోగిస్తూ సరకులు అందజేస్తున్నారు.

4 నుంచి జిల్లా క్రీడా జట్ల ఎంపిక

మెదక్: పాఠశాల క్రీడా సమాఖ్య(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో వచ్చే నెల 4వ తేదీ నుంచి జిల్లా క్రీడా జట్ల ఎంపికలు నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సింహాచలం, జిల్లా పీడీల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు, శ్రీనివాస్‌రావు తెలిపారు. 4వ తేదీన కబడ్డీ, 6న వాలీబాల్, 18న అథ్లెటిక్స్‌లో అండర్ 17, 14 బాలుర, బాలికలకు క్రీడా పోటీలు మెదక్‌లోని ఇందిరాగాంధీ స్పోర్ట్స్ స్టేడియంలో జరుగుతాయని, ఖోఖో పోటీలు 7న తూప్రాన్ మండలం అల్లాపూర్ టోల్‌గేట్ వద్ద ఉన్న తెలంగాణ బాలుర గురుకుల పాఠశాలలో జరుగుతాయని వివరించారు. అర్హత, ఆసక్తి ఉన్న క్రీడాకారులు నిర్ణీత తేదీల్లో ఉదయం 10 గంటల వరకు సూచించిన ప్రదేశంలో హాజరుకావాలన్నారు.

రసాయన రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి

జిల్లా వ్యవసాయాధికారి పరశురాంనాయక్

కౌడిపల్లి: రసాయన ఎరువులను పూర్తిగా తగ్గించి రసాయనరహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని జిల్లా వ్యవసాయాధికారి పరశురాంనాయక్ తెలిపారు. కౌడిపల్లి మండలం తునికి గ్రామ శివారులోని డాక్టర్ రామానాయుడు గ్రామీణాభివృద్ధి విద్యాసంస్థలో బుధవారం సేంద్రియ సాగుపై రైతుల రెండోవిడత శిక్షణలో పాల్గొని మాట్లాడారు. రసాయనాలను పూర్తిగా తగ్గించి సేంద్రియ సాగువైపు రైతులను మళ్లించడం కోసమే శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. రసాయన రహిత వ్యవసాయానికి రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విచ్చలవిడిగా రసాయన ఎరువులు వాడటం వల్ల పంట పొలాలు విషపూరితంగా తయారవుతాయని, కలుషిత ఆహారాన్ని తినడం వల్ల వివిధ రోగాల బారిన పడుతున్నారని గుర్తుచేశారు. జిల్లాలోని 20 మండలాలకు చెందిన రైతులను ఎంపిక చేసి వారం రోజులపాటు శిక్షణనిస్తున్నామని పేర్కొన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకొని గ్రామాలకు వెళ్లిన తర్వాత మిగతా రైతులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. సేంద్రియ సాగు గురించి నల్గొండ జిల్లాకు చెందిన రైతు సత్తిరెడ్డి తన అనుభవాలను వివరించారు. రిసోర్స్‌పర్సన్లుగా సహాయ సంచాలకురాలు ఆదిలక్ష్మి(కౌడిపల్లి), సురేఖ(నర్సాపూర్) వ్యవహరించారు.



సేంద్రియ ఉత్పత్తుల గురించి వివరిస్తున్న ఏడీఏ ఆదిలక్ష్మి

ఒకే రోజు లక్ష మొక్కలు

చిన్నశంకరంపేట: హరితహారం కార్యక్రమంలో భాగంగా ఒకేరోజు లక్ష మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి పూర్తి చేసిన చిన్నశంకరంపేట మండలంలోని వివిధ శాఖల అధికారులు పలువురి ప్రశంసలందుకున్నారు. చిన్నశంకరంపేట శివారు ప్రభుత్వ భూమి ఎడ్లోనిదుబ్బలో, 40 ఎకరాల్లో ఎంపీపీ కృపావతి ఆధ్వర్యంలో బుధవారం కార్యక్రమాన్ని చేపట్టారు. వివిధ గ్రామాల ప్రజలు, యువజన, మహిళా సంఘాల సభ్యులు ఇందులో పాల్గొన్నారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో సైతం ఇదేరోజు విస్తారంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి పూర్తి చేయగా లక్ష లక్ష్యాన్ని పూర్తిచేశారు. గ్రామాల్లో సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఎంపీడీవో బాల ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు. నాటిన ప్రతిమొక్కను రక్షించాలని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని ఎంపీపీ కృపావతి సూచించారు.



ప్రభుత్వ భూమిలో మొక్కలు నాటుతున్న అధికారులు, సిబ్బంది

మెదక్

నేత్ర పరీక్ష శిబిరం

రామాయంపేట: రామాయంపేట విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో సిద్దిపేట కృష్ణసాయి లేజర్ సెంటర్ వారు రామాయంపేటలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు విజయకుమార్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులతో పాటు ఇతరులకు ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించి మందులు అందజేశామన్నారు. శస్త్రచికిత్స అవసరం ఉన్నవారికి ఉచితంగానే నిర్వహిస్తామని పేర్కొన్నారు. విశ్రాంత ఉద్యోగులు పెంటయ్య తదితరులున్నారు.

లక్ష్యాన్ని పూర్తి చేయాలి

మెదక్ అర్బన్, న్యూస్‌టుడే: హరితహారంలో నాటిన ప్రతి మొక్కను కాపాడాలని మెదక్ ఎంపీడీవో రాంబాబు, ఏపీడీ జయసింగ్ పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశమై మాట్లాడారు. నాటిన మొక్కలను రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. కార్యక్రమంలో ఏపీవో పౌల్, అధికారులు మారుతి, ఇందిర తదితరులు ఉన్నారు.

ప్రారంభానికి నోచని భవనం



న్యూస్‌టుడే, చిన్నశంకరంపేట

❑ **సమస్య:** మండల కేంద్రమైన చిన్నశంకరంపేటలోని గాంధీనగర్‌లో రెండేళ్ల క్రితం నూతనంగా పాఠశాల భవనం నిర్మించారు. నేటికీ ప్రారంభించలేదు. పురాతన భవనంలో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. పాఠశాలను కొత్త భవనంలోకి మార్చండి. **– సంతోష్, చిన్నశంకరంపేట**

సమాధానం: నూతన భవనం మా శాఖకు అప్పగించినట్లయితే అందులోకి పాఠశాలను మార్చడానికి చర్యలు తీసుకుంటాం.

– నర్సింహారెడ్డి, ఇన్‌ఛార్జి ఎంపీవో, చిన్నశంకరంపేట

సమస్యలపై స్పందించండి

మీ ఊరిలో తాగునీటి కాలుష్యమా..! రోడ్డుపై గుంతలా..! మురికి కాలువలు శుభ్రం చేయడం లేదా..! అభివృద్ధి పనులు పూర్తి కాలేదా..! మీ ప్రాంతంలోని సమస్యలను 'ఈనాడు' కు వాట్సాప్ ద్వారా తెలియజేయండి. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేస్తాం. సమస్యలను తెలియజేసే స్పష్టమైన ఫొటోతో పాటు మీ పేరు, ప్రాంతం వివరాలతో ఈ నెంబర్లకు వాట్సాప్ చేయండి.

వాట్సాప్ నంబర్లు

మెదక్ అర్బన్	: 9553026695
రామాయంపేట	: 9440231031
చిన్నశంకరంపేట	: 8008573215

ప్రమాదకరంగా కల్వర్టు



న్యూస్‌టుడే, చిన్నశంకరంపేట

❑ **సమస్య:** చిన్నశంకరంపేటలోని నీటిపారుదల శాఖ అతిథిగృహ భవనం ప్రాంతంలో, మెదక్-చేగుంట రహదారిపై పలుసార్లు నిర్మిస్తూ, కూల్చేస్తూ కల్వర్టును అసంపూర్తిగా వదిలేయడంతో ప్రమాదకరంగా మారింది. వెంటనే పూర్తిచేయాలి.

– సాయిలు, చిన్నశంకరంపేట

సమాధానం: సత్వరమే కల్వర్టు నిర్మాణాన్ని పూర్తి చేయించడానికి చర్యలు తీసుకొంటాం. – వెంకటేష్, ఏఈ ర.భ. శాఖ, చిన్నశంకరంపేట

అసంపూర్తిగా ఇల్లు... అందని బిల్లు

న్యూస్‌టుడే, గవలపల్లి (చిన్నశంకరంపేట)



❑ **సమస్య:** అప్పులు చేసి ఇందిరమ్మ పథకంలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టి మూడేళ్లు కావస్తోంది. నేటికీ పూర్తిస్థాయి బిల్లు డబ్బులు అందక అసంపూర్తిగానే మిగిలిపోయాయి. సొంతింటి కల నెరవేరక అప్పుల భయంతో వలస వెళ్లాల్సి వస్తోంది. ఇకనైనా బిల్లు డబ్బులు ఇప్పించి కాపాడండి. **– సోనీ, బాధితురాలు, గవలపల్లి**

సమాధానం: మంజూరు ఉండి గతంలో ఒకసారైనా బిల్లు డబ్బులు పొందిన లబ్ధిదారులకు మాత్రమే మిగిలిన బిల్లు తాలూకు డబ్బులు వచ్చే అవకాశముంది.

– సతీష్‌తివారి, ఇన్‌ఛార్జి ఏఈ, గృహనిర్మాణ సంస్థ, చిన్నశంకరంపేట

శిథిలావస్థలో రెవెన్యూ కార్యాలయం

న్యూస్‌టుడే, చిన్నశంకరంపేట



❑ **సమస్య:** చిన్నశంకరంపేటలో దశాబ్దాల క్రితం నిర్మించిన మండల రెవెన్యూ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరింది. భవనంలోకి వెళ్లడానికి అంతా భయపడుతున్నారు. తహసీల్దారు ఛాంబర్‌తో పాటు అన్నిగదుల్లో పైకప్పు నుంచి వర్షం నీళ్లు వస్తున్నాయి. గోడలు బీటలు వారాయి. దస్త్రాలు భద్రపర్చడానికి సిబ్బంది అవస్థలు పడుతున్నారు. భవనానికి మరమ్మతులు చేయించండి. – నర్సింహులు, చిన్నశంకరంపేట

సమాధానం: భవనం మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపిస్తాం.

– సహదేవ్, తహసీల్దారు, చిన్నశంకరంపేట

విద్యార్థులకు రాత పుస్తకాల పంపిణీ

రామాయంపేట: పేద విద్యార్థులను ప్రోత్సహించడానికి రాత పుస్తకాలు అందజేస్తున్నట్లు రామాయంపేట లయన్స్‌క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. బుధవారం రామాయంపేట పట్టణంలోని ఎంపీపీ కార్యాలయ ఆవరణలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రాత పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు తమవంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. అధ్యక్షుడు కైలాస్, కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, కోశాధికారి యాదగిరి, పీఆర్వో దేమె యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయులు గణేష్, వనజ ఉన్నారు.

జీవనభృతి అందజేయాలి



నిరసన తెలుపుతున్న బీడీ కార్మికులు


రామాయంపేట: బీడీ కార్మికులందరికి జీవనభృతి అందజేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు బాలమణి డిమాండ్ చేశారు. బుధవారం ఈ విషయమై రామాయంపేట ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీడీ కార్మికులకు జీవనభృతి అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం బీడీ కార్మికులకు జీవనభృతి అందజేయకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఎంపీపీ కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు.

సామూహిక భవనం నిర్మించాలంటూ వినతి

రామాయంపేట: ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డిని బుధవారం నిజాంపేట మండల నాయకులు ఆమె గృహంలో కలిశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని తిప్పనగుల్ల తండావాసులు సైతం ఉన్నారు. తండాలో సామూహిక భవనం కావాలని వారు కోరగా రూ. 5 లక్షలు మంజూరు చేసినట్లు నాయకులు పేర్కొన్నారు. అలాగే సుమారు 50 వరకు రెండు పడక గదుల ఇళ్లు అందజేస్తామని హామీ ఇచ్చారన్నారు. మండల ఉపాధ్యక్షులు జితేందర్‌గౌడ్, ఏఎంసీ వైస్‌ఛైర్మన్ కొండల్‌రెడ్డి, యాదగిరి, రాజు, రవి, సుధాకర్‌రెడ్డి, నర్సింలు ఉన్నారు.

బచ్చురాజ్‌పల్లిలోనే ఉంచాలంటూ..

రామాయంపేట: తమను జడ్చెరు తండాలో కలపడం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజ్‌పల్లి తండావాసులు కోరారు. బుధవారం రామాయంపేటలో ఈవోపీర్డీ వెంకటలక్ష్మీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తండాలను పంచాయతీలుగా చేస్తున్న నేపథ్యంలో తమను జడ్చెరు తండాలో కలుపుతున్నట్లు సమాచారం ఉందన్నారు. తమను జడ్చెరు తండాలో కలిపితే గ్రామపంచాయతీకి వెళ్లాలంటే మూడు కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి ఉంటుందన్నారు. దీంతో తాము ఇబ్బందులు పడతామన్నారు. ప్రస్తుతం ఉన్న బచ్చురాజ్‌పల్లి పంచాయతీ పరిధిలోనే ఉంచాలని కోరారు.



వినతిపత్రం అందజేస్తున్న తండావాసులు

నిబంధనలకు విరుద్ధంగా ప్రసూతి సెలవు

రామాయంపేట: నిబంధనలకు విరుద్ధంగా మూడో కాన్పుకు ప్రసూతి సెలవులు తీసుకున్న సంఘటన నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్‌లో చోటుచేసుకుంది. ఈ సంఘటనను పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు వెలుగులోకి తీసుకువచ్చారు. ఆ మహిళా ఉపాధ్యాయురాలికి ముగ్గురు సంతానం కాగా ఉద్యోగంలో చేరాక ఒకరికి, ప్రస్తుతం మరొకరికి ప్రసూతి సెలవులు తీసుకున్నారు. మూడో కాన్పుకు నిబంధనలకు విరుద్ధంగా తీసుకున్నారని వెలుగులోకి వచ్చింది. ఈ విషయమై ఎంఈవో నర్సింహారెడ్డిని వివరణ కోరగా ఈ నెల ఆగస్టు 21న సదరు ఉపాధ్యాయురాలికి మెమో ఇచ్చామన్నారు. దీంతో ఆరునెలల పాటు ప్రసూతి సెలవుల నిమిత్తం అందుకున్న నగదు రూ.1.39 లక్షలు రికవరీ అయినట్లు సమాచారం.

టీపీటీఎఫ్‌లో చేరిక

మెదక్ కలెక్టరేట్: తపస్ డివిజన్ కార్యదర్శి యాదగిరి, టీటీఎఫ్ హవేలిఘణపూర్ మండల అధ్యక్షురాలు స్వప్న బుధవారం టీపీటీఎఫ్‌లో చేరారు. స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కొండల్‌రెడ్డి సమక్షంలో వారు సభ్యత్వం పొందారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగయ్య పాల్గొన్నారు.

నేడు అవగాహన కార్యక్రమం

తారకరామనగర్(మెదక్ కలెక్టరేట్), న్యూస్‌టుడే: అటవీ శాఖ బీట్ అధికారి పోస్టుల విషయమై గురువారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నరసింహం తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే కార్యక్రమానికి నిరుద్యోగులు హాజరు కావాలని సూచించారు.

రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

రామాయంపేట: ప్రభుత్వం రైతులకు ఎనలేని సేవలు అందిస్తోందని, ఇందులో భాగంగానే రైతు సంఘాల ఏర్పాటుకు పూనుకుందని రామాయంపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ నరేందర్ పేర్కొన్నారు. బుధవారం మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్‌ఛైర్మన్ కొండల్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. గతంలో రైతులు ఎరువులు, విత్తనాల కోసం తీవ్ర ఇబ్బందులు పడేవారని, ప్రస్తుతం రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముఖ్యమంత్రి చొరవ తీసుకున్నారన్నారు. రైతుబంధు పథకం ద్వారా మార్కెట్ కమిటీ నుంచి 80 శాతం రుణాలు అందజేయడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. పండిన పంటను నిల్వ ఉంచుకుని గిట్టుబాటు ధర కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి పాటు పడుతున్నామని, ఇందులో భాగంగానే రూ. 1.5 లక్షలతో 250 థాయిలాండ్ కొబ్బరిచెట్లు, అన్ని కాలాల్లో కాసే మామిడి 50, నిమ్మ 50 మొక్కలను మార్కెట్ కమిటీ ఆవరణలో త్వరలో నాటుతామన్నారు. త్వరలో పాలకవర్గ సభ్యులతో మార్కెట్ కమిటీపై అవగాహన యాత్రకు మహారాష్ట్ర, హరియాణాకు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా ఎంపికై కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న కమిటీ కార్యదర్శి మల్లేశంను సన్మానించారు. సర్పంచి ప్రభావతి, డెరెక్టర్లు లలిత, సుభాష్, సిద్దిరాములు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మన్

పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలి

మెదక్ కలెక్టరేట్: నూతన పింఛను విధానాన్ని రద్దు చేసి, పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల 1న తలపెట్టిన సామూహిక సెలవు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం నాయకులు రాజ్‌గోపాల్‌గౌడ్, బాలకృష్ణ, సిద్ధిరాములు, యాదవరెడ్డి, అరుణ్, నాగరాజు డిమాండ్ చేశారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు. సీపీఎస్‌ను రద్దు చేసేంతవరకు పోరాటం కొనసాగిస్తామని నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాములు, సీపీఎస్‌ఈఏ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జలగంప్రసాద్ తెలిపారు. సెప్టెంబరు 1న నల్లబ్యాడ్జిలతో నిరసన తెలపాలని కోరారు.

టీకాలు తప్పనిసరి

శేరిపల్లి(చిన్నశంకరంపేట): రుబెల్లా టీకాను తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయొద్దని, విధిగా చిన్నారులకు వేయించాలని చిన్నశంకరంపేట మండలం శేరిపల్లి గ్రామ సర్పంచి జమాల్‌పురి పద్మ కోరారు. బుధవారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వైద్యసిబ్బంది నిర్వహించిన రుబెల్లా టీకా మందు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.

మెదక్

శౌచాలయాలు నిర్మించకుంటే సరకుల నిలిపివేత

చందంపేట(చిన్నశంకరంపేట): వ్యక్తిగత శౌచాలయాల నిర్మాణాలు విధిగా చేపట్టాల్సిన అవసరముందని చిన్నశంకరంపేట మండల ఎంపీడీవో కార్యాలయ పర్యవేక్షణాధికారి లక్ష్మణమూర్తి, ఈవోపీఆర్డీ కోటిలింగం తెలిపారు. బుధవారం మండలంలోని చందంపేటలో నిర్మాణంలో ఉన్న శౌచాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత శౌచాలయాల నిర్మాణాలకు ముందుకు రానివారికి సెప్టెంబరు నెలలో ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర రేషన్ సరకులు, ఆసరా, జీవనభృతి వంటి పథకాల పింఛన్లు నిలిపివేస్తామన్నారు. సెప్టెంబరు 15లోగా ప్రతి ఇంటి ఆవరణలో నిర్మాణాల పనులు ప్రారంభం కావాలని తెలిపారు.

మధ్యాహ్న భోజనం బిల్లులు విడుదల

మెదక్, న్యూస్‌టుడే: హవేలిఘణపూర్, మెదక్ మండలాలకు సంబంధించిన పాఠశాల మధ్యాహ్న భోజన కార్మికుల నాలుగు నెలల వేతనాలు, మూడు నెలల బిల్లులు విడుదలయ్యాయని ఎంఈఓ నీలకంఠం తెలిపారు. జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన బిల్లులు కూడా మూడు, నాలుగు రోజుల్లో విడుదల అవుతాయని చెప్పారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

సామూహిక సెలవుకు సంపూర్ణ మద్దతు

హవేలిఘణపూర్: సీపీఎస్ రద్దుకు సెప్టెంబరు 1న సామూహిక సెలవుకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు పీఆర్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంతోష్‌కుమార్, రఘుబాబు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని అన్ని పాఠశాలల్లో సీపీఎస్ ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా సామూహిక సెలవు పెట్టాలని పిలుపునిచ్చారు. రాజ్‌పేట గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములుకు సామూహిక సెలవు పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, బాలకిషన్, అశోక్, రాంచందర్, సంతోష్‌కుమార్, ధన్‌రాజ్, బషీరోద్దిన్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించడం లేదు

కౌన్సిల్ సభ్యుల ఆవేదన


మాట్లాడుతున్న పురపాలిక అధ్యక్షులు మల్లికార్జున్‌గౌడ్


పాల్గొన్న కౌన్సిలర్లు

మెదక్ కలెక్టరేట్: ప్రభుత్వ కార్యక్రమాల్లో అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదని కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. పురపాలిక అధ్యక్షులు మల్లికార్జున్‌గౌడ్ అధ్యక్షతన బుధవారం మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ మధుసూదన్‌రావు మాట్లాడుతూ పంచాయతీ రాజ్, ర. భ. శాఖల అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదన్నారు. తమ హక్కులను కాలరాస్తున్నారని 12వ వార్డు కౌన్సిలర్ ఐతారం నర్సింలు అన్నారు. ఇటీవల ర. భ. శాఖ ఆధ్వర్యంలో జరిగిన హైమాస్ట్‌లైట్ల ప్రారంభోత్సవంలో శిలాఫలకంపై కౌన్సిలర్ల పేర్లు చేర్చలేదన్నారు. జిల్లా కేంద్రం ఏర్పాటు అయినందున పట్టణంలో ఆయా వార్డు హద్దులకు సంబంధించి వివరాలు, ప్రొటోకాల్‌కు సంబంధించి కౌన్సిలర్ల వివరాలను అన్నిశాఖల అధికారులకు పంపాలని, ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం చూపుతున్నారని 1వ వార్డు కౌన్సిలర్ అనిల్‌కుమార్ పేర్కొన్నారు. ప్రొటోకాల్ పాటించకపోతే సీఎం, ఎమ్మెల్యేను అడ్డుకుంటామని హెచ్చరించారు. వార్డు హద్దుల వివరాలను గతంలో సంగారెడ్డి నుంచి తీసుకువచ్చానని, అందరికి పంపాలని కౌన్సిలర్ అనిల్‌కుమార్ సూచించగా, ఆయాశాఖల అధికారులకు కమిషనర్ అందజేస్తారని పురపాలిక ఉపాధ్యక్షులు అశోక్ పేర్కొన్నారు. ఈ విషయమై పురపాలిక అధ్యక్షులు మల్లికార్జున్‌గౌడ్ స్పందిస్తూ ఇకముందు ప్రొటోకాల్ పాటించేలా చర్యలు తీసుకుంటామని, విషయాన్ని డీఆర్వో దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.

దోమల నివారణకు ప్రత్యేక కార్యాచరణ

పట్టణంలో దోమల నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు మల్లికార్జున్‌గౌడ్ తెలిపారు. మురుగు ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్ వేయడం, ఫాగింగ్ చేపడతామన్నారు. ఇప్పటికే 400 కుక్కలను పట్టణం నుంచి తరలించామని, మరో నాలుగు రోజుల్లో పూర్తిగా పారదోలుతామని, వరహాలను సైతం పట్టణం నుంచి తరలించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వరాహాల పెంపకందారులతో సమావేశమై వారితో చర్చించామని, వారికి ఆయాశాఖల ద్వారా ఉపాధి నిమిత్తం రుణాలు అందజేసేలా చర్యలు తీసుకోవాలని పురపాలిక అధ్యక్షులు కమిషనర్ ప్రసాద్‌రావును ఆదేశించారు.

- ఒకటో వార్డులో నీటి కుళాయి ఛార్జీలు రూ. 200 వసూలు చేస్తున్నారని, నీటి ఎద్దడి దృష్ట్యా రూ. 50కి తగ్గించి వసూలు చేయాలని కౌన్సిలర్ అనిల్‌కుమార్ విజ్ఞప్తి చేశారు.
- పట్టణంలో పిచ్చిమొక్కలు ఎదగకుండా గడ్డి మందు చల్లాలని కౌన్సిలర్ చంద్రకళ కోరారు. రాందాస్‌చౌరస్తా వద్ద తారురోడ్డు గుంతలు పడి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆమె తెలిపారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు పూర్తయ్యేంత వరకు కష్టాలు తప్పవని, పనులు పూర్తికాగానే పట్టణంలోని రహదారులన్నింటిని ఆధునికీకరిస్తామని పురపాలిక అధ్యక్షులు హామీ ఇచ్చారు.
- పాతబస్టాండ్ వద్దగల మున్సిపల్ దుకాణసముదాయంలోని దుకాణాలు 50 అడుగుల లోపల ఉండగా కేవలం సజ్జలను మాత్రమే కూల్చివేశారని, మున్సిపాలిటీకి సంబంధించి కాబట్టి కూల్చివేయడం లేదనే అపోహ ప్రజల్లో ఉందని మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మధుసూదన్‌రావు అన్నారు. అక్కడ విభాగిని సరిగ్గా లేక కేవలం సజ్జల వరకు మాత్రమే కూల్చివేశారని, ఒకవేళ 50 అడుగుల లోపల ఉంటే కూల్చివేస్తామని, ఈ విషయంలో ఎలాంటి అపోహలకు తావులేదని మల్లికార్జున్‌గౌడ్ స్పష్టం చేశారు.
- వార్డులో మూడు రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదని, ఈ విషయమై ఏఈకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని కౌన్సిలర్ జెల్లగాయత్రి పేర్కొన్నారు.
- స్వచ్ఛ ఆటో టిప్పర్స్ కమ్ ఓనర్స్ స్కీం అమలు కోసం ప్రజల నుంచి యూజర్‌ఛార్జీలు వసూలు చేయాలని నిర్ణయించడం సరికాదని, రూ. 40 బదులు రూ. 20 వసూలు చేయాలని మధుసూదన్‌రావు కోరారు.
- పట్టణంలో మిషన్‌భగీరథ పనులు చేపడుతున్నందున రూ. 20లక్షలతో ఎల్లమ్మగుడి వద్ద పైలాన్‌ను నిర్మించనున్నట్లు పురపాలిక అధ్యక్షులు తెలిపారు. పట్టణంలో ప్రధాన రహదారిపై రాత్రివేళ పశువులు సంచరిస్తున్నాయని, ఆదివారంలోపు సంబంధిత యాజమానులు వచ్చి వాటిని తీసుకెళ్లాలని, లేకుంటే గోశాలకు తరలిస్తామని అన్నారు.
- పట్టణంలో నిరాశ్రయులు, అనాథల కోసం వసతి కల్పించాలని మధుసూదన్‌రావు కోరారు. గతంలో సర్వే చేయగా కేవలం 8 మంది మాత్రమే ఉన్నట్లు తేలిందని, కనీసం 20 మంది ఉంటే ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని కమిషనర్ ప్రసాద్‌రావు తెలిపారు.
- మెదక్ పట్టణంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇళ్లు లేనివారికి మంజూరు చేసే అవకాశం కేంద్రం కల్పించిందని కమిషనర్ ప్రసాద్‌రావు తెలిపారు. రూ. 6 లక్షలలోపు, బీపీఎల్ వారు రూ. 3 లక్షలలోపు ఉన్నవారు అర్హులని పేర్కొన్నారు. గతంలో ఇందిరమ్మ ఇళ్లు పొందినవారు అనర్హులన్నారు. రూ. 6 లక్షల్లో రూ. 1. 5 లక్షలు రాయితీ ఉంటుందని, ఇంటిపైన అదనంగా నిర్మాణం చేపడితే రూ. 1. 50 లక్షలు అందజేయనున్నారని తెలిపారు. సమావేశంలో కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల శ్రేయస్సుకు పాటుపడాలి

రామాయంపేట: విద్యార్థుల శ్రేయస్సుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో నర్సింహారెడ్డి సూచించారు. బుధవారం పాఠశాలల సముదాయ సమావేశం నిజాంపేట మండలంలోని కల్వకుంటలో నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న ఎంఈవో నర్సింహారెడ్డిని సన్మానించారు. పాఠశాలల సముదాయ ప్రధానోపాధ్యాయురాలు పద్మజ మాట్లాడుతూ మూడేళ్లలో ఎంఈవో అందించిన సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులు రామ్మోహన్‌తో పాటు పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సేవతోనే నిజమైన తృప్తి


రాత పుస్తకాలతో విద్యార్థులు

మెదక్ కలెక్టరేట్: మానవసేవయే.. మాధవ సేవ అని, విస్తృతమైన సేవలందించడంలో వాసవీ క్లబ్ ముందుంటుందని క్లబ్ జిల్లా గవర్నర్ మామిడిరాజేందర్ అన్నారు. బుధవారం మెదక్‌లో గవర్నర్ పర్యటన సందర్భంగా జీకేఆర్ గార్డెన్స్‌లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇతరులకు చేసే సేవలోనే నిజమైన తృప్తి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలకు స్టీల్ సామగ్రి, విద్యార్థినులకు రాత పుస్తకాలు, పది మంది నిరుపేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఇటీవల పరిశోధన పూర్తిచేసిన విజయ్‌కుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో వాసవి, వనితా క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, వనజ, బాధ్యులు మశ్చేంద్రనాథ్, వింధ్య, రాధాకృష్ణ, సంతోషి, వీరేందర్, నవీన్ పాల్గొన్నారు.


నాచగిరి హుండీ ఆదాయం రూ.13.89 లక్షలు

వర్గల్: నాచారంగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయం హుండీ ఆదాయాన్ని బుధవారం లెక్కించారు. దేవాదాయశాఖ పర్యవేక్షకులు శివరాజ్ ఆధ్వర్యంలో క్షేత్రంలోని ప్రధానాలయంతో పాటు, ఉపఆలయాల హుండీలను తెరచి మహామండపంలో ఒక్కచోట చేర్చారు. అనంతరం ధర్మకర్తలు, భక్తులు, ఆలయ సిబ్బంది కలిసి లెక్కింపు చేపట్టారు. గడచిన 100 రోజులకు సంబంధించి మొత్తం ఆలయ ఆదాయం రూ.13,89,254 వచ్చినట్లు ఈవో సుధాకర్‌రెడ్డి తెలిపారు.

పల్లెల్లో చవితి సంబురం


హుస్నాబాద్ టీచర్స్ కాలనీలో రూ.లక్ష కరెన్సీతో గణేశుడి అలంకరణ


పాపన్నపేట మండలం ఆరెపల్లిలో...


మెదక్ ఆదిబస్తీలో...


హుస్నాబాద్: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో...


మెదక్‌లో నిమజ్జనానికి తరలుతూ...


హవేలిఘణపూర్ ఔరంగాబాద్‌లో నిమజ్జన వేడుక


చిన్నశంకరంపేటలో పూజలో పాల్గొన్న భక్తులు


రామాయంపేట నస్కల్‌లో గణనాథుడు

పోరాటంతోనే గీత కార్మికుల మనుగడ


మాట్లాడుతున్న పాపని కుమార్‌గౌడ్

మిరుదొడ్డి, న్యూస్‌టుడే: గీత కార్మికుల పట్ల ప్రభుత్వ వైఖరి మారాలని తెలంగాణ గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాపని కుమార్‌గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాగౌడ్ పేర్కొన్నారు. బుధవారం మిరుదొడ్డి సీతారామచంద్ర స్వామి కల్యాణ మండపంలో జిల్లా కన్వీనర్ నర్సాగౌడ్ అధ్యక్షతన తెలంగాణ గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా ప్రథమ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గీత కార్మికుల భవిష్యత్తుకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెరాస ప్రభుత్వ తీరుతో కార్మికులు అన్నివిధాలా అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గౌడ కులవృత్తిని ఆధునీకరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. తమపై అణిచివేత ధోరణి కొనసాగుతోందని నిరసన వ్యక్తం చేశారు. గీత కార్మికుల కోసం ప్రత్యేకంగా రూ. 5 వేల కోట్ల నిధులతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. సర్దార్ పాపన్నగౌడ్ జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. జనగామ జిల్లాకు పాపన్నగౌడ్ పేరును నామకరణం చేయాలన్నారు. హైదరాబాద్ ట్యాంకుబండ్‌పై పాపన్న గౌడ్ విగ్రహాన్ని నెలకొల్పాలన్నారు. అనంతరం నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నాయకులు భూమాగౌడ్, రాజాగౌడ్, పరుశురాం గౌడ్, అంజాగౌడ్, సురేష్‌గౌడ్, పాల్గొన్నారు.

విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి: భాజపా



మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి రఘునందన్‌రావు

మెదక్ కలెక్టరేట్: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. బుధవారం బీజేవైఎం మెదక్ అసెంబ్లీ సోషల్ మీడియా వర్క్‌షాప్ స్థానిక మంజీరా గార్డెన్స్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని ఉద్యమ సమయంలో డిమాండ్ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, నేడు అధికారంలోకి రాగానే ఎంఐఎంకు తొత్తుగా మారి నిర్వహించడం లేదని దుయ్యబట్టారు. మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల్లో విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నారని, అదే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా జరపకపోవడం శోచనీయమన్నారు. ప్రధాని మోదీ పాలన గత ప్రధానమంత్రుల పాలన కంటే భిన్నంగా ఉందని, అవినీతిని రూపుమాపేందుకు, నల్లధనాన్ని వెలికితీసేందుకు పెద్దనోట్లను రద్దు చేశారని తెలిపారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ స్థానాల్లో పార్టీ పోటీ చేస్తుందని, అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు చోళ రాంచరణ్‌యాదవ్, సోషల్‌మీడియా రాష్ట్ర కన్వీనర్ వెంకట్‌రమణ, ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, బాధ్యులు రాజ్‌అరుణ్, భాస్కర్‌రెడ్డి, అప్పాలసునీల్, గంగమోహన్, శ్రీపాల్, నర్సింగ్, రాహుల్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వసతిగృహం.. కళావిహీనం!



బూర్గుపల్లి వసతిగృహం పరిస్థితి

(మొదటి పేజీ తరువాయి) గదులు శుభ్రంగా ఉంటే సౌకర్యవంతంగా ఉంటుంది. భవనానికి ఎప్పటికప్పుడు అవసరమైన మరమ్మతులు చేయించడంతో పాటు, కనీసం రెండు, మూడేళ్లకు ఒకసారైనా భవనాలకు రంగులు వేయిస్తే బాగుంటుంది. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగులు, పళ్లాలు, దుప్పట్లు, చెప్పులు వంటివి సమకూరుస్తున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ... భవనాల నిర్వహణ, వసతుల కల్పనను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిర్వహణ, రంగులు వేసేందుకుగాను పలు సంవత్సరాలుగా నిధులు మంజూరుకాకపోవడం గమనార్హం. దీంతో చాలా చోట్ల భవనాల గోడలు బీటలు వారి, పైకప్పు పెచ్చులూడి వర్షం పడితే కురుస్తున్నాయి. కొన్నిచోట్ల తలుపులు, కిటికీలు విరిగిపోయాయి. రెవెన్యూ డివిజన్ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలోని బీసీ బాలుర వసతిగృహం పైకప్పు నుంచి పెచ్చులూడి పడుతున్నాయి. వానపడితే గదులు కారుతున్నాయి. ఇక్కడ 100 మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రామాయంపేట పట్టణంలోని బాలుర, బాలికల వసతిగృహాలది ఇదే పరిస్థితి.



రామాయంపేట బాలుర వసతిగృహ భవనానికి పగుళ్లు

నివేదికలు పంపుతున్నాం

– సుధాకర్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి

వసతిగృహ భవనాల్లో కొన్ని అధ్వానంగా మారిన మాట వాస్తవమే. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో సమీక్షలు జరిగిన సందర్భాల్లో భవనాల స్థితిగతులను వారి దృష్టికి తీసుకెళుతున్నాం. ఏఏ వసతి గృహానికి ఎన్ని నిధులు అవసరమనే దానిపై అంచనాలు రూపొందించి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తున్నాం. నిధులు మంజూరైతే మరమ్మతులు చేయించి, రంగులు వేయిస్తాం. కలెక్టర్ అత్యవసర నిధి నుంచి కొన్ని డబ్బులు వచ్చాయి. వాటితే కొంతమేరకు పనులు చేయిస్తున్నాం.

ఎండుతున్న తరుణం.. వానతో జీవం!

(మొదటిపేజీ తరువాయి) ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈక్రమంలో ఈ సారి తొలకరి వర్షాలు ముందుగానే పలకరించాయి. జూన్ నెలలో ఆశాజనకంగా కురియడంతో రైతులు ఉత్సాహంగా పంటల సాగు చేపట్టారు. జిల్లాలో ప్రధాన పంట వరి అయినప్పటికీ, సాగునీటి వనరులు నిండే స్థాయిలో భారీ వర్షాలు పడకపోవడంతో గతేడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎక్కువ మంది మొక్కజొన్న వైపు మొగ్గు చూపారు. ఘనపూర్ ఆనకట్ట పరిధిలోని కొల్చారం, మెదక్, పాపన్నపేట మండలాలు, మంజీరా పరివాహక ప్రాంతంలోని కొడిపల్లి, టేక్మాల్, హవేలి ఘనపూర్ మండలాల పరిధిలో వరి సాగు ఎక్కువగా ఉండగా.. జిల్లాలోని మిగితా మండలాల్లో బోర్ల వసతి ఉన్న రైతులు వరి వేశారు. ఎక్కువ శాతం పంటలు సాగయ్యే జులై నెలలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటి దాకా జిల్లాలో 80 శాతం మేర పంటలు సాగయ్యాయి. ప్రస్తుత వానాకాలంలో జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల పంటల సాధారణ సాగు విస్తీర్ణం 2,35,292 ఎకరాలు కాగా ఇప్పటి వరకు 1,87,182 ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. పంటల వారీగా చూస్తే సాగులో మొక్కజొన్న 84,685 ఎకరాలతో మొదటి స్థానంలో ఉండగా, 48,100 ఎకరాలతో వరి రెండో స్థానంలో, 23,960 ఎకరాలతో పత్తి మూడో స్థానంలో ఉన్నాయి.

జిల్లాలో పంటల సాగు వివరాలిలా (ఎకరాల్లో)

పంట	సాధారణ విస్తీర్ణం	సాగైన విస్తీర్ణం
వరి	95,170	84. 685
మొక్కజొన్న	69,962	48,100
పత్తి	33,987	23,960
కంది	7,860	7,757
పెసర	9,387	10,030
మినుము	3,940	4,010
సోయాబీన్	3,485	2,875
జొన్న	2,,287	1,100
చెరకు	8,580	4,042
పొద్దుతిరుగుడు	85	57
ఉల్లి	172	107

తొలిరోజు ఆసక్తిగా పరిశీలన



సమావేశానికి హాజరైన నందిని సిధారెడ్డి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, డా.పాపయ్య, తదితరులు



దేశభక్తి గీతంపై విద్యార్థుల ప్రదర్శన

(మొదటిపేజీ తరువాయి) ఉదయం 10 గంటలకు బృందం కళాశాలకు చేరుకోగా ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రవికుమార్, గవర్నింగ్ బాడీ సభ్యులు డా. హరినాథశర్మ, కళాశాల అకడమిక్ సమన్వయకర్తలు డా. గోపాల సుదర్శనం, హరికృష్ణ, న్యాక్ సమన్వయకర్త ఏవీ శర్మ, అధ్యాపక బృందం ఘన స్వాగతం పలికింది. ఎన్‌సీసీ అధికారి శ్రీనివాస్ నేతృత్వంలో కేడెట్లు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ప్రిన్సిపల్ ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కళాశాల చరిత్రను వివరించారు. విద్యా ప్రమాణాలపై కూలంకషంగా చర్చించారు. కళాశాలలో కామర్స్ విభాగం సహా వివిధ విభాగాలు, వ్యాయామ విద్య విభాగాన్ని పరిశీలన చేశారు. విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి చేపడుతున్న కార్యక్రమాలను పీడీ ప్రభు వివరించారు. గ్రంథాలయం నిర్వహణ, విద్యార్థులు ఉపయోగించుకుంటున్న తీరుపై తెలుసుకున్నారు.

ప్రస్తుత, పూర్వ విద్యార్థులతో విడివిడిగా..

కళాశాల ప్రస్తుత, పూర్వ విద్యార్థులతో న్యాక్‌బృందం విడివిడిగా సమావేశాలు నిర్వహించింది. మొదట పూర్వ విద్యార్థులతో వివిధ అంశాలపై మాట్లాడారు. ఇందులో తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ డా. నందిని సిధారెడ్డి, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు డా.జి.పాపయ్య, గవర్నింగ్ బాడీ మెంబర్ డా. సురేందర్ ఉన్నారు. కళాశాల విద్యాశాఖ ప్రత్యేక అధికారి డా. శ్రీరాములు, బీజేఆర్ కళాశాల ప్రిన్సిపల్ పద్మాదేవి సీసీఈ ప్రతినిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాక్ బృంద ప్రతినిధులు మాట్లాడారు. ప్రభుత్వ విద్యాసంస్థపై కృతజ్ఞతగా, ఆసక్తిగా ఉండటం అభినందనీయమన్నారు. శుభ పరిణామమని, భవిష్యత్తులోనూ ఇదే తీరున వ్యవహరించాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు ప్రోత్సాహం నిరంతరం ఉండాలని ఆశిస్తున్నట్లు స్పష్టం చేశారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

కళాశాలలో సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ అంశాలపై విద్యార్థులు నృత్యాలతో హోరెత్తించారు. తెలంగాణ సంస్కృతిని చాటే బోనాల ప్రదర్శన, బతుకమ్మ, వివిధ కళాప్రదర్శనలు వారిలోని కళా నైపుణ్యాన్ని చాటాయి. జాతీయ భావాన్ని ప్రతిబింబించే నృత్యాలతో మంత్రముగ్ధుల్ని చేశారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి బృంద సభ్యులు మాట్లాడారు. సాంస్కృతిక, విద్యావిషయిక విషయాల్లో ఆసక్తి ఎల్లపుడూ ఉండాలన్నారు. అన్నింటా ఆశావహ దృక్పథంతో ముందుకు సాగాలని హితవు పలికారు. రాత్రి 8 గంటల వరకు వారి పరిశీలన కొనసాగింది. అధ్యాపకులు హుస్సేన్, రవీందర్ రెడ్డి, దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.


మత్స్యకారుల ప్రగతే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి) చేయాలన్న సంకల్పంతో ఒక యూనిట్‌ను 80శాతం రాయితీపై ఇస్తున్నట్లు తెలిపారు. ఒక్కో యూనిట్ ధర నూ.30 లక్షలు ఉండగా అందులో లబ్ధిదారుడు 20 శాతం వాటాగా డబ్బులు చెల్లిస్తే సరిపోతుందన్నారు. మత్స్యశాఖకు ఉమ్మడి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.5 కోట్లు కేటాయించే వారని ఇప్పుడు సొంత రాష్ట్రంలో రూ.వెయ్యి కోట్లు పెట్టామన్నారు. మత్స్యకారులకు ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలను సైతం ఇచ్చినట్లు గుర్తుచేశారు. రూ.20 వేలు ఖరీదు చేసే ఫిష్‌స్టాల్‌ను కేవలం రూ 5 వేలకు అందజేస్తున్నామన్నారు. చేపలను గ్రామాలు, పట్టణాల్లోని మురుగు కాలువల వెంట అమ్ముకోకుండా ఈ స్టాళ్లను కొనుగోలు చేసుకోవాలన్నారు. ఇక ఇప్పటివరకు రాష్ట్రంలో 15.36 లక్షల గొర్రెలను పంపిణీ చేశామన్నారు. గత ప్రభుత్వాలన్నీ హామీల కోతలకు పరిమితమైతే ఇప్పుడు చేతలతో చేసి చూపెడుతున్నట్లు తలసాని ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే బాబూమోహన్ మాట్లాడుతూ.. .. గోదావరి జలాలు వస్తే సింగూరు జలాశయం ఎన్నటికీ ఎండిపోదని, ప్రతి సంవత్సరం కోటి చేపపిల్లలు విడుదల చేయాలని మంత్రిని కోరారు.

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	87–00	90–00
రిటైల్	102–00	105–00
డ్రెస్డ్	143–00	152–00
స్కిన్‌లెస్	168–00	179–00

వెన్‌కాబ్: 9849219870
సుగుణ: 9346589121



యువతరం ఈ మధ్యకాలంలో పుస్తక పఠనాన్ని చాలావరకు పక్కన పెట్టింది. చదివితే పాఠ్యపుస్తకాలు.. లేదంటే కంప్యూటర్, సెల్‌ఫోన్లలో చాటింగ్‌లు, ఆటలకే పరిమితమవుతోంది. చదువులయ్యాక పోటీ పరీక్షలకు కొత్తగా సిద్ధమవుతున్న తరుణంలో ఈ ప్రభావం ప్రతికూలంగా మారుతోంది.

పుస్తక పఠనం.. విజయానికి మథనం

సామాజిక మాధ్యమాలతో సమయం హరీ!

పోటీ పరీక్షల వేళ అవస్థ



న్యూస్‌టుడే, గజ్వేల్ అర్బన్

దేశమైనా తిరుగు.. కోశమైనా చదువు.. అన్నది సామెత. లోకజ్ఞానం, సామాజిక స్పృహ అలవడేది వీటితోనేనన్న భావనతో చెప్పిన మాటలివి. ఇందులో మొదటిది అందరికీ కుదరకపోవచ్చు.. కానీ రెండోదైన పుస్తక పఠనం సులువైనదే కాదు, అందరికీ సాధ్యమైనది కూడా. పుస్తకాలకు రెక్కలుండవు.. కానీ వాటిని చదివితే మనకు ఎన్నెన్నో రెక్కలొచ్చినట్టు ఉంటుంది. ఆ రెక్కలే జ్ఞానాన్ని, ఆలోచనా శక్తిని, సృజనాత్మక నైపుణ్యాన్ని, లోక పరిశీలనా దృష్టిని కలిగిస్తాయి. పఠనాన్ని యువత అలవాటుగా చేసుకుంటే జ్ఞాపకశక్తి పెరిగి పోటీ పరీక్షల్లో రాణించేందుకు దోహదపడుతుందని విద్యావేత్తలు సూచిస్తున్నారు.

విద్యార్థి దశ నుంచే పాఠ్య పుస్తకాలతో పాటు వీలు చూసుకొని వివిధరకాల గ్రంథాలు, పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి. అయితే నేటి తరానికి మొదట నుంచి పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర పుస్తకాలు చదివే అలవాటు ఉండటం లేదు. ఫలితంగానే చదువు అయిన తర్వాత అప్పటికప్పుడు పోటీ పరీక్షలకు భిన్నమైన పుస్తకాలు పట్టి ఇబ్బంది పడుతున్నారు. వివిధ రకాల పుస్తకాలు చదివితే ఆలోచనా శక్తి పెరుగుతుందని గ్రహించలేకపోతున్నారు. పఠనం లోపించిన వారిలో చాలామంది జీవితంలో ఏదైనా పెద్ద సమస్య ఎదురైనప్పుడు ఆలోచించలేకపోతున్నారు. త్వరితగతిన నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. ఎదురైన సమస్యలను తట్టుకోలేకపోతున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ముందుకు దూసుకెళ్లలేకపోతున్నారు.


గ్రంథాలయాలకు దూరం..

పాఠశాల, కళాశాలల్లో ఉన్నప్పుడు గ్రంథాలయాలకు వెళ్లకుండా చదువు అంతా పూర్తయ్యాక వెళ్లి పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, ఇతర గ్రంథాలు చదివే వారే జిల్లాలో ఎక్కువగా కనిపిస్తున్నారు. దీనివల్ల కొంతమందికే ప్రయోజనం ఉండవచ్చు. మిగిలిన వారు అప్పటికప్పుడు సంబంధిత అంశాలపై పట్టు సాధించలేరు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నామన్న హడావుడి తప్ప ఫలితం ఉండదు. అందుకే చదువుకునే రోజుల నుంచే గ్రంథాలయాలకు వెళ్లడం, మంచి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి. జిల్లాలో సిద్దిపేటలో ప్రధాన గ్రంథాలయం ఉండగా, మిగతా మండల కేంద్రాల్లో 11 శాఖా గ్రంథాలయాలు, 4 గ్రామ గ్రంథాలయాలున్నాయి. వీటన్నింటికీ రోజుకు వచ్చే వారిలో యువతీ యువకులు వెయ్యి లోపే ఉండటం గమనార్హం.

నిత్యం ఒక గంట..

ప్రభుత్వ కళాశాలల్లో గ్రంథాలయాలు ఉన్నాయి. అయితే కొద్దిమందే వాటిని సద్వినియోగం చేసుకుంటున్నారు. చాలా ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో గ్రంథాలయాలు ఉండటం లేదు. అక్కడ చదువుకునే విద్యార్థుల కోసం ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రత్యేక చొరవ చూపి పుస్తకాలు ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉంది.

- సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ బడులు 1026 ఉండగా 86 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 205 ప్రైవేటు పాఠశాలల్లో 15 వేల మంది ఉన్నారు. ఇంటర్‌లో 20 ప్రభుత్వ కళాశాలల్లో 4 వేల మందికిపైగా, 54 ప్రైవేటు కళాశాలల్లో 15 వేలకు పైగా మంది చదువుతున్నారు. అలాగే డిగ్రీలో 7 ప్రభుత్వ కళాశాలల్లో 3,500కు పైగా, 20 ప్రైవేటు కళాశాలల్లో 13 వేల మంది, పాలిటెక్నిక్, పీజీ, ఇంజినీరింగ్, బీఈడీ, డీఈడీ కళాశాలలన్నీ కలిపి పదుల సంఖ్యలో ఉండగా వెయ్యికిపైగా విద్యార్థులు చదువుకుంటున్నారు.



అనేక రుగ్మతలకు దారి..: డా.పెంటాచారి, వైద్యుడు, గజ్వేల్



యువత కంప్యూటర్లు, టీవీలు, అంతర్జాలం, ఫేస్‌బుక్‌లు, వాట్సాప్‌లతో ఎక్కువగా సమయం గడిపి అనేక రుగ్మతలతో బాధపడుతున్నారు. పుస్తక పఠనాన్ని చిన్నప్పటి నుంచి అలవర్చుకోవాలి. దీనివల్ల మేధాశక్తి పెరిగి మెదడు ఎంతో ఉల్లాసంగా ఉంటుంది. ప్రతి విషయంపై ఆలోచనా శక్తి పెరుగుతుంది. త్వరితగతిన నిర్ణయం తీసుకోగలరు. ఇది లేకనే భావితరం తమ జీవితాలను చీకటిమయం చేసుకుంటున్నట్టు తోస్తుంది.

పఠన కేంద్రాలు ఏర్పాటు చేయాలి: డా.ఎం.రమేశ్‌బాబు, తెలుగు ఉపన్యాసకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గజ్వేల్



నేటి విద్యార్థులు, యువతరం ఎంతసేపు తమ పాఠ్యపుస్తకాలతోనే కుస్తీ పడుతున్నారు. మిగిలిన సమయంలో అంతర్జాలం పద్మవ్యూహంలో పడి ఇతర గ్రంథాలను చదవడం లేదు. తీరిక సమయాన్ని ఈ దిశగా మళ్లించాలి. గ్రంథాలను చదివిన వారు జీవితంలో ఎలాంటి ఒడిదొడుకులనైనా ఎదుర్కొని ముందుకు సాగిపోగలరు. ప్రతి విద్యాసంస్థలో పుస్తక పఠన కేంద్రాలు ఏర్పాటుచేయాలి.

లక్ష్యం ముందు.. ఓడిన వైకల్యం..!

స్ఫూర్తిదాయకం.. యాదయ్య ప్రయత్నం

లక్ష్యాన్ని సాధించాలంటే నిరంతరం శ్రమించాలి. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సకలాంగులు రాణించాలంటేనే కష్టంగా మారుతోంది. ఇలాంటి తరుణంలో అంధత్వం ఉందని ఆ యువకుడు బాధ పడలేదు. పట్టుదలతో దేన్నైనా సాధించవచ్చని నిరూపించారు. కంటి చూపు లేకున్నా.. స్నేహితుల సహకారంతో చదువుతూ పలువురి మన్ననలు అందుకుంటున్నారు. సంగారెడ్డి జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని యాదయ్య స్ఫూర్తిదాయక కథనమే ఇది.



పాలనాధికారి నుంచి ప్రశంసాపత్రం అందుకుంటూ..

ఉపాధ్యాయుడిని కావడమే లక్ష్యం: యాదయ్య

ప్రతి నిమిషాన్ని వృథా చేయకుండా చదువుకునేందుకు దృష్టి సారిస్తున్నా. స్నేహితుల సహకారం, ఆడియో సీడీలు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో చదువును కొనసాగిస్తున్నా. డైట్ అనంతరం ఉపాధ్యాయుడిని కావడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నా. అనంతరం మరింత కష్టపడుతూ చదివి గ్రూప్-2 సాధిస్తా. పోటీ పరీక్షలకు ఎప్పటికప్పుడు సిద్ధమవుతున్నా. తల్లిదండ్రులు కూడా పూర్తిగా సహకరిస్తున్నారు.

న్యూస్‌టుడే, టేక్మాల్

టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి రాములు, లలిత దంపతుల కుమారుడు యాదయ్య. చిన్నప్పటి నుంచి కంటిచూపు సరిగా లేదు. 2003 సంవత్సరంలో పదో తరగతి పరీక్ష రాశారు. అప్పుడు కంటిచూపు కొంత మెరుగ్గానే ఉంది. తెలుగు సబ్జెక్టులో ఉత్తీర్ణత సాధించలేదు. ఆ తర్వాత కంటిచూపు మందగించింది. అప్పటికే ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న కుటుంబసభ్యులు కంటి శస్త్ర చికిత్సకు డబ్బులు లేక మిన్నకున్నారు. అప్పటి నుంచి యాదయ్య ఇంటి వద్దే ఉన్నారు. కంటి చూపు పూర్తిగా క్షీణించడంతో స్నేహితుల సహకారంతో చదువుకొని.. 2013 సంవత్సరంలో పదో తరగతి పరీక్షను సహాయకుడి తోడ్పాటుతో రాసి ఉత్తీర్ణులయ్యారు. 2014లో హెచ్‌ఈసీలో చేరారు. అధ్యాపకుల ప్రోత్సాహం, స్నేహితుల సహకారంతో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 500 మార్కులకు గాను 427 మార్కులు సాధించారు. కళాశాల స్థానంలో ప్రథమ స్థానంలో నిలిచారు. రెండో సంవత్సరంలో హెచ్‌ఈసీ గ్రూపు స్థాయిలో జిల్లాలో మూడో ర్యాంకుతో పాటు జిల్లా ప్రభుత్వ కళాశాలల పరిధిలో హెచ్‌ఈసీ గ్రూపు విభాగంలో జిల్లా ప్రథమ స్థానం సాధించారు. ప్రస్తుతం సిద్దిపేటలో డైట్ రెండో సంవత్సరం చదువుతున్నారు. హైదరాబాద్‌లోని సంవృత ట్రస్టు వారు సబ్జెక్టులపై ఇచ్చిన ఆడియో సీడీల ద్వారా పరీక్షలకు సిద్ధమవుతున్నారు.

విధి 'చిన్న చూపు' చూసింది

యాదయ్యకు చిన్నప్పుడు ఒక కంటికి దెబ్బ తగలడంతో ఒక కంటి చూపు తగ్గింది. క్రమంగా మరో కంటిపై ప్రభావం పడటంతో ఆ నేత్రం చూపు తగ్గే పరిస్థితి ఏర్పడింది. ఈ స్థాయిలో శస్త్రచికిత్స చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేదు. అయినప్పటికీ కుటుంబ సభ్యులు అప్పు చేసి 2004 సంవత్సరంలో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించారు. అప్పట్లో చూపు కొంత మెరుగైంది. వైద్యుల సూచనలతో అదేఏడాది మరోసారి లేజర్ ఆపరేషన్ నిర్వహించినా చూపు పూర్తిస్థాయిలో రాలేదు. క్రమంగా రెండు కళ్లు కనబడక అంధుడిగా మారారు.

ప్రతిభకు తార్కాణాలు


- జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా 2015 జనవరి మాసంలో అందోలు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన క్విజ్, ఉపన్యాస పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. అదే సంవత్సరం జిల్లా స్థాయి క్విజ్‌లో ద్వితీయ స్థానంలో నిలిచి కలెక్టర్ రాహుల్‌బొజ్జా చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.
- జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా 2015 డిసెంబరులో నిర్వహించిన జిల్లా స్థాయి ఉపన్యాస పోటీల్లో రెండో స్థానం.
- జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఈ ఏడాది నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్‌లో ప్రథమ స్థానంలో నిలిచి కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకున్నాడు.
- 2016లో మంత్రి హరీశ్‌రావు యాదయ్యకు ల్యాప్‌టాప్ అందించి అభినందించారు. దీంతో వాయిస్ ద్వారా చదువుకునేందుకు అనుకూలమైన సాఫ్ట్‌వేర్ వేసుకొని వినియోగిస్తున్నారు.
- 2017 జనవరిలో సిద్దిపేటలో యువతరంగం కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా క్విజ్‌లో రెండో స్థానంలో నిలిచారు.
- 2017లో రిపబ్లిక్ డే సందర్భంగా సంగారెడ్డి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి, నగదు అందుకున్నారు.
- డైట్ సెట్‌లో ప్రథమ సంవత్సరం ఫలితాల్లో కళాశాల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు.
- హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాష్ట్ర సాగర సంఘం ఆధ్వర్యంలో యాదయ్యను ఈ ఏడాది ఆగస్టు 20న ఘనంగా సన్మానించారు.

ఇది రైతు మార్కెట్

రాజీవ్ రహదారిపై ప్రజ్ఞాపూర్ వద్ద..

క్రయవిక్రేతలకు సకల హంగులు

మార్కెటింగ్ శాఖ చేసిన ఒక చిన్న ప్రయత్నం.. రైతు జీవితాల్లో పెద్దమార్పును తీసుకొచ్చింది. పండించిన కూరగాయలు, పండ్లను ధైర్యంగా అమ్ముకునే కొండంత ధీమాను తెచ్చిపెట్టింది. రాజీవ్ రహదారి పక్కన ప్రజ్ఞాపూర్ వద్ద సకల హంగులతో తొలి ప్రయత్నంగా నిర్మించిన మార్కెట్‌యార్డు దిగ్విజయంగా సాగుతుండటంతో అన్నదాతలు ఆనందంగా ఉన్నారు. దశాబ్దాల కాలంగా పడిన యాతన తీరటంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇలాకాలో ప్రయోగాత్మకంగా నిర్మించిన ఈ మార్కెట్ ఇప్పుడు రాష్ట్రానికే మార్గదర్శకంగా నిలుస్తోంది.



మార్కెట్‌లో కూరగాయలు అమ్ముకుంటున్న రైతులు

న్యూస్‌టుడే, గజ్వేల్

సాగునీటి ప్రాజెక్టులు లేకపోవటంతో గజ్వేల్ ప్రాంత రైతులు ప్రతి నీటిబొట్టును ఒడిసి పడుతూ వ్యవసాయం కొనసాగిస్తున్నారు. విద్యుత్తు ఆధారిత బోరు బావుల్లో లభ్యమయ్యే కొద్దిపాటి నీటిని సద్వినియోగం చేసుకుంటూ ఆరుతడి సాగు ఎంచుకున్నారు. గజ్వేల్ మండలం లింగరాజుపల్లి, ముట్రాజ్‌పల్లి; వర్గల్ మండలం పాతూరు, పాములపర్తి, ఇప్పలగూడెం తదితర గ్రామాలకు చెందిన వందలాది చిన్న, సన్నకారు రైతు కుటుంబాలు దశాబ్దకాలంగా డ్రిప్ విధానంతో కూరగాయలు, కంకులు, పండ్లు, పూలు పండిస్తున్నారు. వీటిని రాజీవ్‌రహదారి పక్కన ప్రజ్ఞాపూర్ వద్ద అమ్ముతూ జీవనోపాధి పొందుతున్నారు. రహదారిపై వచ్చి పోయే కార్లు, ప్రైవేటు బస్సులు, పర్యటక వాహనాలు, ద్విచక్రవానదారులు రోడ్డు పక్కన నిలిచి తాజా కూరగాయలు కొనుగోలు చేస్తున్నారు. ఇలా ఇక్కడ వ్యాపారాలు జోరందుకోవటంతో వందకుపైగా దుకాణాలు వెలిశాయి. కొనుగోలుదారులు కూరగాయల కోసం రోడ్డు పక్కన వాహనాలు నిలపటం వల్ల ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయని పోలీసులు పలుమార్లు దుకాణాలను తొలగించినా.. బతిమాలుకుంటూ అలాగే వ్యాపారాలు సాగిస్తున్నారు. ఇప్పుడు పక్కాగా మార్కెట్ అందుబాటులోకి రావటంతో వ్యాపారాలు రెండింతలు పెరిగాయి.

మొగ్గ తొడిగిన మంత్రి ఆలోచన

ఎవరూ అడగకపోయినా.. రైతుల ఇబ్బందులను స్వయంగా చూసి రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. ఆయన మదిలో మెదిలిన ఆలోచన మొగ్గ తొడగటంతో.. రైతుల కల సాకారమైంది. ప్రజ్ఞాపూర్ వద్ద రైతు మార్కెట్ కోసం 2017 జనవరి 1న శంకుస్థాపన చేసిన మంత్రి అన్నీ స్వయంగా పర్యవేక్షించి పూర్తి చేయించారు. జులై 26న ప్రారంభోత్సవం చేశారు. సుమారు రూ.70 లక్షలు వెచ్చించి సకల సదుపాయాలు కల్పించారు. ఏకకాలంలో వంద మంది రైతులు దుకాణాలు ఏర్పాటు చేసుకునేలా ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం ఇక్కడ నిత్యం రూ.3 నుంచి రూ.4 లక్షల మేర వ్యాపారం జరుగుతోంది.

పార్కింగ్ స్థలాలు, ఆట వస్తువులు

రహదారిపై ప్రయాణించే వారు కూరగాయలు కొనేందుకు ఆగిన సందర్భంలో సేద తీరేందుకు పూల తోట, పిల్లలు ఆడుకునేందుకు ఆట వస్తువులు ఏర్పాటుచేశారు. ఫలహారశాలలను కూడా నిర్మించారు. శౌచాలయాలు, తాగేందుకు శుద్ధినీటి ప్లాంటు ఉన్నాయి. చూపరులను ఆకట్టుకునేలా యార్డులో కూరగాయలు అమ్ముకుని డబ్బులు తీసుకునే ప్రతిమ కట్టించారు. కొనుగోలుదారులకు సదుపాయాలు కల్పించటంతో వచ్చేవారంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ జరుగుతున్న లావాదేవీలను మంత్రి హరీశ్‌రావు సిద్దిపేట నుంచి హైదరాబాద్ వెళ్లే సమయంలో స్వయంగా పరిశీలిస్తున్నారు. ఇప్పటివరకు రెండు పర్యాయాలు ఇక్కడ ఆగి రైతులతో మాట్లాడి బాగోగులు తెలుసుకున్నారు.

అందరికీ సౌకర్యం: శ్రీనివాస్, కొనుగోలుదారుడు, హైదరాబాద్



కూరగాయలు అమ్మునేందుకు మార్కెట్ నిర్మించటం వల్ల ఇటు రైతులకే కాదు.. కొనుగోలు చేసుకునే వారికి కూడా మంచి సౌకర్యాలు కల్పించారు. పిల్లలు ఆడుకునేందుకు ఏర్పాట్లు చేశారు. తాగేందుకు నీరు, కూర్చుని సేద తీరేందుకు ఏర్పాట్లు ఉన్నాయి. సౌకర్యంగా కాసేపు కూర్చుని కూరగాయలు, కంకులు కొనుగోలు చేస్తున్నాము.

ఆసరా దొరికింది: మంజుల, రైతు, పాతూరు

రోడ్డు పక్కన దుకాణాలు పెడితే ప్రమాదాలు జరుగుతున్నాయని ఎన్నోసార్లు పంచాయతీ వాళ్లు, పోలీసులు వెళ్లగొట్టారు. తట్టలు పడేశారు. బతిమిలాడుకొంటూ అమ్ముకుని కాలం గడిపినం. ఇన్ని రోజులకు ప్రభుత్వం మాపై దయదలిచి నీడను కల్పించింది. అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయించింది.. ఇప్పుడు మా జీవితాలకు ఓ ధీమా, అసరా దొరికినట్టయింది. ఇబ్బందులు లేకుండా కూరగాయలు అమ్ముకుంటున్నాము.



సంతోషంగా ఉంది - యాదమ్మ, రైతు



రోడ్డు పక్కన దుకాణాలు పెట్టుకుని అమ్ముకునే మాకు హరీశ్‌రావు సారు నీడ కల్పించారు. ఇప్పుడు సంతోషంగా కూరగాయలు అమ్ముకుంటున్నాము. లాభం పొందుతున్నాము.

రైతుల సంక్షేమం కోసం సదుపాయాలు

- వెంకట్‌రాహుల్, మార్కెట్ కార్యదర్శి



రైతుల బాగు కోసం సీఎం కేసీఆర్ నియోజకవర్గంలో మార్కెటింగ్ శాఖ తరపున మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలో సదుపాయాలు కల్పించాం. షెడ్లు, తాగునీరు, పార్కింగ్, శౌచాలయాలు, ఫలహారశాల ఇలా అన్ని ఏర్పాట్లు చేశాము. పరిశుభ్రత కోసం ప్రత్యేకంగా కార్మికులను నియమించి పర్యవేక్షిస్తున్నాము. రైతుల సమష్టి కృషితో మార్కెట్‌ను మరింత బాగు చేసేందుకు కృషి జరుగుతోంది. మొక్కజొన్న కంకులు అమ్ముకునే వారికోసం మరిన్ని షెడ్లు నిర్మించనున్నాము.

ప్రజ్ఞాపూర్ వద్ద రాజీవ్ రహదారి పక్కన సకల సదుపాయాలతో నిర్మించిన రైతు మార్కెట్



నాద వినోదం

- జానపద కళల్లో రాణింపు
- డప్పు, నృత్యంతో అలరిస్తున్న యువకుడు



నృత్య ప్రదర్శన ఇస్తున్న కుమార్(పాతచిత్రం)

పాశ్చాత్య సంస్కృతి ప్రభావంతో మనవైన సంప్రదాయాలు, కళలంటే ఏమిటో విద్యార్థులు, యువత మరిచిపోతున్నారు. ఇలాంటి తరుణంలో చదువుతో పాటు జానపద కళల్లో మెరుస్తున్నాడు మిరుదొడ్డికి చెందిన కుమార్. ఇటీవల పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయం నిర్వహించిన ఫోక్ ఆర్ట్స్ పీజీ విభాగం ప్రవేశార్హత పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించాడు. సౌకర్యాలు లేకపోయినా.. ఉన్న వనరులనే సద్వినియోగం చేసుకుంటూ ప్రత్యేకంగా నిలిచాడు. ఇష్టమైన పాటలు, డప్పు, నృత్యంలో రాష్ట్ర స్థాయిలో ప్రదర్శనల్లో ప్రతిభ కనబరిచి మన్ననలు పొందుతున్నాడు. జానపద కళల్లో జిల్లా కీర్తిని చాటుతున్న తీరుపై కథనం.

న్యూస్‌టుడే, మిరుదొడ్డి

మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన ధర్మారం పోచయ్య, రుక్కవ్వ దంపతుల ఐదో కుమారుడు కుమార్. చిన్నప్పటి నుంచి జానపద కళలపై అభిరుచి పెంచుకున్నాడు. స్థానిక మంజీర, స్పందన యువజన సంఘాల్లో సభ్యత్వం తీసుకుని జానపదాల్లో నిష్ణాతులైన బాల్‌రాజు, రామచంద్రం, రోశయ్య, దశరథం వద్ద విద్య నేర్చుకున్నాడు. జానపద పాటలు, డప్పు వాయిద్యం, నృత్యంలో విశేషమైన నైపుణ్యం సాధించాడు. బీఎడ్ పూర్తిచేశాక జీవనోపాధి కోసం మండల పరిధిలోని వీరారెడ్డిపల్లిలో ప్రైవేటు పాఠశాల నెలకొల్పాడు. చిన్నారులకు తర్ఫీదు ఇచ్చి పాఠశాల వార్షికోత్సవంలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇప్పిస్తున్నాడు. తాను ఉపాధి పొందుతూ తనలాంటి నిరుద్యోగ యువతీ, యువకులు కొందరికి జీవనోపాధి కల్పించాడు. ఇంతటితో తృప్తి పడని కుమార్ తనలోని కళాకారుడికి గుర్తింపు కోసం పరితపిస్తున్నాడు. ఈ క్రమంలోనే ఇటీవల పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం నిర్వహించిన ఫోక్ ఆర్ట్స్ పీజీ ప్రవేశపరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించాడు.



రవీంద్రభారతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కుమార్‌ను అభినందిస్తున్న నిర్వాహకులు

జాతీయ స్థాయిలో ప్రదర్శనలు

జానపద కళల్లో ప్రతిభ చాటేలా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రదర్శనల్లో కుమార్ పలువురి ప్రశంసలు అందుకున్నాడు. 2006 నుంచి 2014 వరకు రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలలో రవీంద్రభారతి కళాతోరణంలో వరుసగా ప్రదర్శనలిచ్చాడు. 2017లో వరంగల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి యువజనోత్సవాలలో మూడో స్థానం సాధించాడు. ఖమ్మం, నిజామాబాద్, విశాఖపట్నం, దిల్లీ, మెదక్, ఎద్దుమైలారం తదితర ప్రాంతాల్లో 150 పైగా ప్రదర్శనలిచ్చి ప్రత్యేకంగా నిలుస్తున్నాడు.



ఒక్క ట్వీట్ చాలు..!

పోకిరీలపై పోలీస్ దూకుడు

పెరుగుతున్న ఫిర్యాదుల సంఖ్య

యువతులు.. విద్యార్థినులకు దన్ను

ఈనాడు, హైదరాబాద్

'ఒక్క ట్వీట్ చాలు.. పోకిరీలను పట్టేస్తాం'.. ఇది హైదరాబాద్ పోలీసుల తాజా విధానం.. విద్యార్థినులు.. మహిళలను వేధిస్తోన్న వారిని అరెస్ట్ చేసేందుకు వీలుగా నగరంలోని ప్రతి పోలీస్ ఠాణా ఇన్‌స్పెక్టర్ పేరుతో ట్విట్టర్ ఖాతాలను తెరిచారు. బాధితులెవరైనా సరే ట్విట్టర్‌లో తమ ఆవేదన తెలిపితే చాలు... వెంటనే స్పందిస్తున్నారు. 'షి' బృందాలతో పాటు శాంతి భద్రతల పోలీసులూ ఆకతాయిలను అదుపులోకి తీసుకుని తాట తీస్తున్నారు. వేలమంది విద్యార్థినులు, మహిళలు ట్విట్టర్‌ను వినియోగిస్తుండడంతో పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నారు. బాధితులు లేదా సమాచారం ఇచ్చేవారు ట్విట్టర్ ద్వారా వేధింపుల సమాచారం ఇస్తే చాలు... రహస్యంగా అక్కడికి వెళ్లి పోకిరీలను అరెస్ట్ చేస్తున్నారు. కొద్దిరోజుల వ్యవధిలోనే 126మందిని పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించారు. తీవ్రత ఆధారంగా కేవలం ట్విట్టర్, వాట్సాప్ ఫిర్యాదుల ద్వారా కేసులు నమోదు చేస్తున్నారు.



సామాజిక మాధ్యమాలు.. లఘుచిత్రాలు

మెట్రో నగరాల్లో మహిళలకు వేధింపులు క్రమంగా పెరుగుతున్నాయి. పోకిరీలు, రౌడీలను ఎదిరిస్తే పరువు పోతుందన్న భావనతో బాధితులు వేధింపులను మౌనంగా భరిస్తున్నారు. చట్టం వీరికి రక్షణగా ఉన్నా పోలీసులంటే భయం కారణంగా వారికి ఫిర్యాదు చేయలేక పోతున్నారు. రెండేళ్ల క్రితం 'షి'బృందాలు ప్రారంభమయ్యాక పరిస్థితిలో కొంత మార్పు వచ్చింది. కొందరు 'షి'బృందాలకు సమాచారం ఇస్తున్నారు. పోలీసులు వేధింపులపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించడంతో అవగాహన పెరిగింది. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, బస్‌స్టాప్‌లు, బస్సులు, మహిళా వసతి గృహాలు, షాపింగ్‌మాల్స్‌లో 'షి' బృందాల సభ్యులు వెళ్లి మహిళలతో మాట్లాడుతున్నారు. ఆయా ప్రాంతాల్లో కరపత్రాలు ఇస్తున్నారు. పోస్టర్లు, స్టిక్కర్లు అంటిస్తున్నారు. ట్రాఫిక్ కూడళ్ల వద్ద డిజిటల్ చిత్రాలను ప్రదర్శిస్తున్నారు. వేధింపులు ఎదుర్కొవాల్సిన అవసరం ఎంత మాత్రం లేదని వారిని చైతన్య పరిచేందుకు లఘుచిత్రాలను రూపొందించారు. వాస్తవిక ఘటనల స్ఫూర్తితో వీటిని చిత్రీకరించారు. చరవాణులు వినియోగిస్తున్న వారి సంఖ్య పెరుగుతుండడంతో వాట్సాప్, ట్విట్టర్ ద్వారా కూడా ఫిర్యాదులు చేసే వెసులుబాటును కల్పించారు. ప్రచారం నిర్వహించినప్పటి నుంచి క్రమంగా ఫిర్యాదులూ పెరుగుతున్నాయి.

వెంటపడి.. భయపెట్టి.. వేధించి...

వేధిస్తున్నవారిని పట్టుకునేందుకు 'షి' బృందాలు పనిచేస్తున్నా.. చరవాణులు, అంతర్జాల ఆధారిత నేరాలకు పాల్పడేవారు విద్యార్థినులు, మహిళలు ఇంకా వేధిస్తూనే ఉన్నారు. తెలిసిన వారున్నా లేకపోయినా.. కేవలం ఫోన్ నంబరుంటే చాలు అసభ్యంగా మాట్లాడుతున్నారు. బాధితులు మాట్లాడక పోయినా, నంబరు గుర్తించి సమాధానం ఇవ్వకపోయినా వేర్వేరు నంబర్లతో ఫోన్ చేసి భయపెడుతున్నారు. పైశాచిక మనస్తత్వం ఉన్న కొందరు నేరగాళ్లు బూతులు తిడుతున్నారు. అసభ్య, అశ్లీల వీడియోలను చరవాణులకు పంపుతున్నారు. మరికొందరు అర్ధరాత్రి దాటాక ఒంటిగంట నుంచి మూడు గంటల వరకు విరామం లేకుండా ఫోన్లు చేస్తూ హింసిస్తున్నారు. ఇలాంటి చిత్రహింసలు ఎదుర్కొంటున్న వారిలో కొందరు వైద్యులు కూడా ఉన్నారు. బహిరంగ ప్రదేశాల్లో వేధించినా, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడినా మారువేషాల్లో ఉండే 'షి'బృందాలు పట్టుకుంటాయి. ఫోన్లు, సామాజిక మాధ్యమాల్లో వేధిస్తే బాధితులు ఫిర్యాదు చేస్తేనే తప్ప పోలీసుల దృష్టికి సమస్య రాదు. బాధితుల నిస్సహాయతను ఆసరాగా చేసుకుని కొందరు నేరగాళ్లు మరింత రెచ్చిపోతున్నారు. బాధితుల చిరునామాలను సేకరించాక వెంటాడి, వేధిస్తున్నారు. దీనిపై బాధితులు మిన్నకుండి పోతుండడంతో ఇంకా కొనసాగుతోంది.

బాధితులిలా.. (శాతాల్లో)

13-18 ఏళ్లు:	15
18-25 ఏళ్లు:	60
25-35 ఏళ్లు:	20
35-45 ఏళ్లు:	05

అత్యంత గోప్యం.. సాంత్వన..

చరవాణులు, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు ఎదుర్కొంటున్న వారి కోసమే వాట్సాప్, ట్విట్టర్ సేవలను పోలీసులు అందుబాటులోకి తెచ్చారు. నిందితులు మాట్లాడిన మాటలు(రికార్డు చేసుంటే), అసభ్య సందేశాలు, వీడియోలను వాట్సాప్, ట్విట్టర్ ద్వారా పంపితే చాలు. మిగిలిన వ్యవహారమంతా 'షి' బృందం సభ్యులు చూసుకుంటారు. బాధితులు ఎవరికీ చెప్పుకోలేక మధనపడి కుంగి పోకూడదన్న భావనతో ఈ సౌకర్యాన్ని కల్పించారు. బాధితుల వివరాలను పోలీసులు మాత్రమే తీసుకుని వారి పేర్లు ఎక్కడా బహిర్గతం కాకుండా గోప్యత పాటిస్తున్నారు. బాధితుల చరవాణుల నుంచి కాకుండా ఇతర చరవాణుల నుంచి ఫిర్యాదు చేసినా సరే వారితో మాట్లాడి వివరాలు సేకరించి వెంటనే కేసు నమోదు చేస్తున్నారు. ఇంతేకాదు... ట్విట్టర్ ద్వారా పోస్ట్ చేసిన వెంటనే బాధితులతో మాట్లాడి నిందితులు ఎక్కడున్నారు? ఏంచేస్తున్నారన్న వివరాలు అడిగి ఒకవేళ సమీపంలోనే నిందితులుంటే వారిని వెంటనే అదుపులోకి తీసుకునేందుకు వీలుగా అక్కడున్న 'షి'బృందాలకు సమాచారం ఇస్తున్నారు. పోలీసులు బాధితులకు భరోసా ఇస్తుండడం, గోప్యత పాటిస్తుండడంతో క్రమంగా ఫిర్యాదుల సంఖ్య పెరుగుతోందని, ఆరునెలల్లో ట్విట్టర్ ద్వారా 450 ఫిర్యాదులు వచ్చాయని పోలీస్ అధికారులు వివరించారు.



రంగధాముని చెరువు

'నాణ్యత'కు నీళ్లొదిలారు..!

● చెరువులను పరీక్షించడంలో పీసీబీ అలసత్వం

● 185 చెరువులుంటే.. 20లోనే నాణ్యత పరీక్షలు

ఈనాడు, హైదరాబాద్

కర్ణాటక కాలుష్య నియంత్రణ మండలి బెంగళూరులోని నీటి వనరుల పరిస్థితిపై ఓ ప్రత్యేక అధ్యయనం చేసింది. 67 చెరువుల్లోని నీరు తాగేందుకు పనికి రావని తేల్చింది. . చర్యలు తీసుకునేలా ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసింది.

మరి.. మన పీసీబీ అధికారులు ఏం చేస్తున్నారో తెలిస్తే ముక్కున వేలేసుకోకమానరు.. ప్రత్యేక అధ్యయనాల సంగతి దేవుడెరుగు.. చెరువులు, కుంటల్లోని నీటి నాణ్యతను పరీక్షించడంలోనూ అలసత్వం ప్రదర్శిస్తున్నారు.. ఎందుకిలా అంటే సిబ్బంది కొరత, నిధుల లేమిని సాకుగా చూపిస్తున్నారు. కనీసం కాలుష్యపు నురుగతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న నగరవాసుల కష్టాలనైనా చూసి అడుగు ముందుకేయాల్సిన అవసరముందని పర్యావరణవేత్తలు సూచిస్తున్నారు.



కాలుష్య కాసారాలుగా..

నేషనల్ వాటర్ క్వాలిటీ మానిటరింగ్ ప్రోగ్రాం(ఎన్‌డబ్ల్యూఎంపీ) కింద పీసీబీ గ్రేటర్‌లోని 20 చెరువుల్లో నీటి నాణ్యతను పరీక్షిస్తోంది. ఇందుకయ్యే వ్యయంలో కొంత మొత్తాన్ని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి భరిస్తుంది. ఆ జాబితాలో హుస్సేన్‌సాగర్, ఫాక్స్ సాగర్, హస్మత్‌పేట్, రంగధాముని చెరువు, ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్, నల్ల చెరువు, సరూర్‌నగర్ చెరువు, నూర్ మహమ్మద్ కుంట, నల్ల చెరువు, మల్లాపూర్ ట్యాంక్, నాచారం పెద్ద చెరువు, సఫిల్‌గూడ చెరువు, సరూర్‌నగర్ చెరువు, రాజేంద్రనగర్‌లోని నూర్ మహమ్మద్ కుంట, ప్రేమాజీపేట తదితర నీటి వనరులు ఈ జాబితాలో ఉన్నాయి. ఆయా చెరువుల నుంచి క్రమం తప్పకుండా నీటి నమూనాలను సేకరించి పీహెచ్, టోటల్ డిసాల్వ్‌డ్ సాలీడ్స్(టీడీఎస్), డిజాల్వ్‌డ్ ఆక్సిజన్(డీవో), నైట్రేట్, బయోలాజికల్ ఆక్సిజన్ డిమాండ్(బీవోడీ), ఫాస్పేట్, బోరాన్, కోలిఫాం కాలుష్య ఉద్గారాల తీవ్రత స్థాయిని లెక్కిస్తారు. ఆ గణాంకాల ఆధారంగా నీటి వనరులు కలుషితమయ్యాయా.. వాటి పరిస్థితేంటో పరిశీలిస్తారు. ఈ 20 చెరువుల్లో ఒకటి, రెండు మినహా మిగిలినవన్నీ కాలుష్య కోరల్లో చిక్కుకున్నాయి.

ప్రతిపాదనలేవీ..?

చెరువుల నగరంగా భాగ్యనగరం ప్రసిద్ధి. ప్రతి 2.5 కిలోమీటర్ల విస్తీర్ణానికి ఒక చెరువు ఉన్న నగరం మనది. జీహెచ్ఎంసీ పరిధిలోనే సుమారు 20 ఎకరాల విస్తీర్ణం కంటే ఎక్కువగా ఉన్న చెరువుల సంఖ్య 160కి పైగా ఉన్నట్లుగా పర్యావరణ వేత్తలు స్పష్టం చేస్తున్నారు. 'పీసీబీ మాత్రం 20 చెరువుల్లోనే నీటి నాణ్యతను పరీక్షిస్తుంది.. సీపీసీబీ నిధులు ఇస్తుంది కనుక తప్పనిసరి పరిస్థితుల్లో వాటిని పట్టించుకుంటున్నారు. లేకపోతే.. అటువైపు చూడకపోయేవాళ్లు' అని విమర్శిస్తున్నారు. ఇదిలా ఉండగా సిబ్బంది కొరత, నిధుల లేమితోనే ఇతర చెరువులపై దృష్టి సారించడం లేదని పీసీబీ అధికారులు వివరిస్తున్నారు. వాస్తవానికి ప్రతి నెలా ఒక్కో చెరువులో నీటి నాణ్యతను పరీక్షించాలంటే నమూనాల సేకరణ, అనాలిసిస్‌కు సుమారు రూ.5వేల వరకు ఖర్చవుతుంది. ఇందులో సగానికంటే ఎక్కువే సీపీసీబీనే భరిస్తుంది.. సిబ్బంది కొరత విషయానికొస్తే.. ప్రతి నెలకు ఒకసారి మాత్రమే నీటి నమూనాల్ని సేకరిస్తారు. కాబట్టి ఉన్నవాళ్లతో ఇబ్బందేం ఉండదు. సీపీసీబీ అనుమతితో కొత్తగా ఇంకొన్ని నీటి వనరులను జాబితాలో చేర్చేందుకు అవకాశముంది. కాకపోతే.. మన పీసీబీ అధికారులు మాత్రం ఆరేళ్ల నుంచి ఇంత వరకు ప్రతిపాదనల్ని పంపలేదు.

సమన్వయం అవసరం

శనివారం కూకట్‌పల్లిలోని ధరణీ కాలనీవాసులు పక్కనే ఉన్న పరికిచెరువు నుంచి వెలువడిన కాలుష్యపు నురగతో నరకం చూశారు. ఇక్కడే కాదు రెండు నెలల వ్యవధిలో 5 చెరువుల్లోనూ ఇదే పరిస్థితి. ఇప్పటికీ అప్రమత్తం కాకపోతే భాగ్యనగరమంతా ఇదే పరిస్థితి ఖాయమని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఎప్పటికప్పుడు నీటి నాణ్యతను పరీక్షించి.. చేయి దాటిపోయిన వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచిస్తున్నారు. ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ కాలుష్యాన్ని తగ్గించుకునేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరముందంటున్నారు. అన్ని కాకపోయినా కనీసం ముఖ్యమైన వాటినైనా జాబితాలో చేర్చాలని కోరుతున్నారు. ఎలాగూ వ్యయాన్ని భరించే ఆర్థిక స్థోమత కాలుష్య నియంత్రణ మండలికి ఉందని.. సిబ్బంది కొరతను అధిగమించేందుకు జేఎన్టీయూ, ఉస్మానియా తదితర విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులను భాగస్వామ్యం చేయాలని సూచిస్తున్నారు.

పర్యావరణహితంగా పరిశ్రమలు కొనసాగాలి

హైదరాబాద్: పర్యావరణ హితంగా పరిశ్రమలు కొనసాగాలని, విద్యుత్, నీరు వంటి వనరులను పొదుపుగా వినియోగించుకునేందుకు అందుబాటులో ఉన్న ఆధునిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని పలువురు పారిశ్రామికవేత్తలు పేర్కొన్నారు. బుధవారం సీఐఐ ఆధ్వర్యంలో మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో 16వ ఎనర్జీ ఎఫిషియన్సీ సమ్మిట్‌ను ప్రారంభించారు. పేపర్‌టెక్, గ్రీన్ షుగర్ సమ్మిట్, పవర్‌ప్లాంట్ సమ్మిట్‌ల పేరిట కాగితం, చెక్కర, విద్యుత్ పరిశ్రమలకు సంబంధించి వేర్వేరు అంశాలపై చర్చించారు. ఆయా రంగాల నిపుణులు హాజరై తమ కంపెనీల్లో అనుసరిస్తున్న పర్యావరణహితమైన చర్యలు, విద్యుత్‌పొదుపు విధానాలను వివరించారు. 150 కంపెనీలనుంచి వచ్చిన ప్రతినిధులు ఆయా అంశాలపై సదస్సులో పత్రాలను సమర్పించారు. పర్యావరణ పరంగా వస్తున్న సవాళ్లను ఎదురుకునేందకు కాగితం పరిశ్రమలు మెరుగైన విధానాలను అవలంబించాల్సిన అవసరముందని వివరించారు. కార్యక్రమంలో షుగర్ టెక్నాలజీస్ అసోయేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు సంజయ్ అవస్థి, టాటా పవర్ కంపెనీ చీఫ్ సీటీడీఎస్ ప్రవీణ్ పాల్గొన్నారు.





పండుగ సందడి.. జిహ్వాకు కట్టడి

- చవితి నుంచి వరుస వేడుకలే
- తీపి పదార్థాలతో అనారోగ్య ముప్పు
- ఆహారం మోతాదు మించకుండా జాగ్రత్తలు

ఈనాడు, హైదరాబాద్

వినాయక చవితి మొదలుకొని ఒకటి తర్వాత ఒకటి వరుసగా పండుగలే పండుగలు. దసరా, దీపావళి...అనంతరం సక్రాంతి...మధ్య చిన్న చిన్న పండుగలు బోలెడన్ని వస్తుంటాయి. కుటుంబ సభ్యులు, బంధువులతో ఒకటే సందడి. చిన్నా పెద్దా అందరికీ నోరూరించేవి పిండి వంటలే. నేతితో చేసిన గారెలు, బూరెలు, లడ్డూలు...ఇలా ఎన్నో రకాలు...జిహ్వాచాపల్యంతో చాలామంది వీటిని లాగించేస్తుంటారు. ఈ సందడిలో ఎంత తింటున్నారో కూడా మరిచిపోతుంటారు. అప్పటివరకు పాటించిన ఆహార నియమాలన్నీ గాలిలో కలిసిపోతాయి. ఈ రోజుల్లో మితిమీరి తినడం వల్ల శరీరంలోకి మళ్లీ కేలరీలు పోగవుతాయి. పండుగ అంటే పిండి వంటల రుచి చూడాల్సిందే. బెల్లంతో చేసిన అరిసెలు, నేతితో చేసిన మురుకులు, సకినాలు లాంటి సంప్రదాయ వంటలు చిన్నపిల్లలకు ఆరోగ్యకరమే.. అదే పెద్దవాళ్ల విషయంలో మాత్రం కాస్త జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మధుమేహం, హృద్రోగ సమస్యలతో ఉన్నవారు నూనె, నెయ్యి, చక్కెర అధిక మోతాదులో ఉన్న పిండి వంటల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిందే.

మద్యపానం ప్రమాదమే...

మద్యపాన ప్రియులు పండుగ పేరు చెప్పి స్నేహితులు, బంధువులతో మందు పార్టీల్లో మునిగి తేలుతుంటారు. ఇలా జీర్ణ వ్యవస్థను ఒక్కసారిగా మార్పునకు గురిచేయడం వల్ల ఒక్కోసారి వాంతులు అవడం, కడుపునొప్పి లాంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఊబకాయం, డయాబెటిస్, గుండె జబ్బులు ఉన్నవారు...పండగ పేరుతో అతిగా మద్యం తాగడం, నూనెతో చేసిన పదార్థాలు మితిమీరి తినడంతో దాని ప్రభావం కాలేయంపైనా పడుతుంది. మద్యం అతిగా తీసుకుంటే కొన్నిసార్లు శరీరంలో చక్కెర స్థాయిలు తగ్గిపోతాయి. కొంతమందికి గాల్ బ్లాడర్ సమస్య, కడుపుబ్బడం వంటి ఇబ్బందులు తలెత్తుతాయి. పండుగ హడావుడిలో వేళాపాళా లేకుండా కొందరు భోజనాలు చేస్తారు. రోజూ తినాల్సిన సమయానికి కాకుండా అర్ధరాత్రి దాటిన తర్వాత తినడం వల్ల రక్తంలో



చక్కెర స్థాయిలు పెరగడం, తీసుకున్న ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోవడం తదితర ఇబ్బందులు తలెత్తుతాయి. కొందరిలో రక్తపు వాంతులు అవుతాయి. కొన్నిసార్లు వాంతి అయిన పదార్థం ఊపిరితిత్తుల్లోకి చేరితే ఊపిరి తీసుకోవడం ఇబ్బంది అవుతుంది. గుండె నొప్పి, బ్రెయిన్‌స్ట్రోక్ వంటి తీవ్ర పరిణామాలకు దారి తీసే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

ఈ నియమాలు పాటించాలి..

- సాధ్యమైనంత వరకు ఇంటిలో తయారు చేసిన ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఊబకాయం, మధుమేహం, హృద్రోగ సమస్యలు ఉన్నవారు ఎంత తక్కువ మోతాదులో తీసుకుంటే అంత మంచిది.
- పిండి వంటల్లో చక్కెర తక్కువ మోతాదులో ఉన్నవి...పీచు ఉన్న పదార్థాలు మంచిది. అవి కూడా తక్కువ మోతాదులో తీసుకోవాలి.
- పండగ రోజుల్లో అతిథుల రాక ఎక్కువ. మర్యాద కోసం పిండి వంటలు, స్నాక్స్ పెడుతుంటారు. వారితోపాటు మనమూ కూర్చొని తినడం వల్ల మనకు తెలియకుండానే ఎక్కువ మోతాదులో కాలరీలు శరీరంలోకి చేరతాయి.
- రోజూ మాదిరిగానే ఉదయం వేళకు అల్పాహారం, భోజనం తీసుకోవడం వల్ల ఒకవేళ అతిథులు వచ్చినా...వారితోపాటు మనం తినకుండా ఉండేందుకు వీలుంటుంది.
- చక్కెరతో చేసిన పదార్థాలను కళ్లకు కన్పించేటట్లు పెట్టడం వల్ల జిహ్వాచాపల్యం వేధిస్తుంది. వాటిని డబ్బాల్లో పెట్టి ఉంచాలి.
- పిండి పదార్థాలకు బదులు... మంచి పండ్లు, సలాడ్లు తీసుకోవడం వల్ల ఆరోగ్యంతోపాటు ఇతర చిరు తిళ్లపై మనసు మళ్లదు.
- కొంచెం పిండి వంటలు తిన్నా సరే...వాటిని చాలా నెమ్మదిగా తినాలి. దీనివల్ల ఎక్కువ తినేందుకు ఆస్కారం ఉండదు.

సాంకేతిక విద్యాక్షేత్రంలో.. క్రీడా ప్రాంగణం

- రూ.12.9కోట్లతో జీప్లస్2గా ఇండోర్ స్టేడియం నిర్మాణం
- ఇప్పటికే ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఆమోదముద్ర
- జేఎన్‌టీయూలో అర ఎకరంలో నిర్మాణానికి కసరత్తు



ఇండోర్ స్టేడియం కోసం ప్రతిపాదించిన స్థలం ఇదే

అదొక సాంకేతిక విశ్వ విద్యాలయం.. వందలాది ఇంజినీరింగ్ కళాశాలలకు మార్గనిర్దేశం చేసేది అక్కడి నుంచే.. వేలాదిమంది విద్యార్థులు సాంకేతిక విద్యను అభ్యసిస్తుంటారు... అలాగని విద్యకే పరిమితం కాకుండా క్రీడల్లోనూ తమ సత్తా చాటి వర్సిటీకి వన్నె తీసుకొస్తున్న విద్యార్థులు ఎంతోమంది ఉన్నారు... క్రీడా పోటీలు నిర్వహించేందుకు మాత్రం బయటి మైదానాలపై ఆధారపడాల్సిన పరిస్థితి. ఇప్పటివరకు అక్కడ క్రీడాపరంగా మైదానం లేకపోవడంతో అరకొర సదుపాయాలతో నెట్టుకొస్తున్నారు. ఇక్కడి అవసరాలు.. క్రీడలను ప్రోత్సహించేందుకు కావాల్సిన ఏర్పాట్లకు సంబంధించి కొన్నేళ్లుగా క్రీడా విభాగంనుంచి ఉప కులపతులకు వినతులు వెళుతూనే ఉన్నాయి. వాటికి ఊ కొడుతున్నారే తప్ప తరువాత పట్టించుకున్నవారు లేకుండాపోయారు. ఎట్టకేలకు ఇందుకు కసరత్తు మొదలైంది.

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే

కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూహెచ్‌లో ఇంజినీరింగ్, ఇతర పీజీ కోర్సులకు సంబంధించి మొత్తం దాదాపు 4వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. సాంకేతిక విద్యలో మార్గనిర్దేశం చేయడమే కాదు.. మార్గదర్శకులుగా ఉండాలని ఇటీవల వర్సిటీలో పీజీ వసతిగృహం ప్రారంభించిన సందర్భంగా మంత్రి కడియం శ్రీహరి అధికారులకు సూచించారు. అందుకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించుకొని క్యాంపస్‌ను తీర్చిదిద్దాలని చెప్పారు. వాస్తవంగా ఇప్పటివరకు వర్సిటీలో క్రీడాపరంగా బయటికి చెప్పుకొనేంతగా సదుపాయాలు లేవనే చెప్పాలి. క్రీడా కాంప్లెక్స్ ఉన్నా అరకొర ఏర్పాట్లతోనే కొనసాగుతోంది. ఏటా వర్సిటీనుంచి వందలాది మంది విద్యార్థులు అంతరవర్సిటీ క్రీడా పోటీలు, రాష్ట్ర, జాతీయస్థాయిలో వివిధ క్రీడా పోటీలకు హాజరై సత్తా చాటుతుంటారు. ఇక ఇక్కడ ఏదైనా టోర్నమెంట్ నిర్వహించాలంటే ఏర్పాట్లు సరిగా లేక ఇబ్బందులు పడుతూవస్తున్నారు. దీన్ని అధిగమించేందుకు ఎట్టకేలకు ముందడుగు పడింది.

ఆమోదం లభించిందిలా..

విశ్వవిద్యాలయంలో అంతర క్రీడా మైదానం కోసం ఎప్పటినుంచో ప్రతిపాదన ఉంది. క్రీడా విభాగం అధికారులు పదేళ్లుగా వచ్చిన ప్రతి వీసీకి ప్రతిపాదనలు పంపుతూనే ఉన్నారు. ఆమోదం మాతకనం ఎవరూ ఇవ్వలేదు. ఇటీవల మరోసారి ప్రతిపాదనను ప్రస్తుత ఉపకులపతి వేణుగోపాల్‌రెడ్డికి అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో చర్చించారు. దీనిపై చర్చించిన ప్రతినిధులు అంతర మైదానం నిర్మాణం అవసరమని గుర్తించి ఆమోదముద్ర వేశారు. దీనికి సంబంధించి మినిట్స్ విడుదల కావాల్సి ఉంది. అది రాగానే అధికారికంగా వర్సిటీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు రంగంలోకి దిగుతారు. ముందుగా కన్సల్టెన్సీతో డిజైన్ తయారుచేయించి తర్వాత టెండర్లు పిలుస్తామని. ఆ వెంటనే నిర్మాణానికి శ్రీకారం చుడతామని ఇంజినీరింగ్ విభాగం చీఫ్ ఇంజినీర్ లక్ష్మణరావు తెలిపారు. వర్సిటీలో అంతర మైదానం అవసరమని గుర్తించడంతోనే ప్రతిపాదనలు పంపామని చెప్పారు.

నిర్మాణం జరిగేది ఇలా..

ఇప్పటికే విశ్వ విద్యాలయం ఆవరణలో అంతర మైదానం కోసం స్థలాన్ని గుర్తించారు. ప్రస్తుత క్రీడాకాంప్లెక్స్ పక్కనే ఉన్న దాదాపు ఎకరం స్థలంలో అర ఎకరానికిపైగా దీని కోసం కేటాయించారు. ఇక్కడ బోర్డు కూడా పాతారు. దానిపై ప్రతిపాదిత ఇండోర్ స్టేడియం అని రాసి ఉంచారు. ఈ స్థలంలో జీ ప్లస్‌టు అంతస్థుల్లో అంతర మైదానం నిర్మాణం జరుగుతుందని ఈఈ చంద్రశేఖర్, పీడీ గోపీకృష్ణ వివరించారు. తొందరలోనే నిర్మాణం ప్రారంభించే అవకాశముందని పేర్కొంటున్నారు. రూ.12.9కోట్ల కేటాయింపునకు ఈసీ ఆమోదం లభించడంతో తొందరలోనే మరో అడుగు ముందుకు పడే అవకాశాలు ఉన్నట్లు చెబుతున్నారు.

క్రీడా ఏర్పాట్లు ఇవీ..

అంతర మైదానంలో షటిల్, బ్యాడ్మింటన్ కోర్టులు నాలుగు చొప్పున 8ఉంటాయి. షటిల్ కోర్టులు మల్టీపర్పస్‌లో వాడుకునేలా రూపొందించనున్నారు. అవసరమైనప్పుడు వాలీబాల్, బాస్కెట్‌బాల్ ఆడుకునే అవకాశం ఉంటుంది. విశాలమైన టీటీహాల్స్, మహిళలు, పురుషులకు వేర్వేరుగా అధునాతన వ్యాయామశాలలు, క్యారమ్స్, చెస్ ఆడుకునేందుకు ప్రత్యేక గదులు, యోగా కేంద్రం, స్క్వాష్ రాకెట్, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఒక హాల్ ఉంటాయి. వీటితో పాటు 500మంది క్రీడాకారులు వసతి పొందేలా ప్రత్యేక గదులు, హాళ్లు, మేనేజర్లు, శిక్షకుల కోసం ప్రత్యేక వసతి సౌకర్యం, కాన్ఫరెన్స్‌హాల్, పీడీ ఆఫీసుతో పాటు అన్ని ఏర్పాట్లు ఇందులో ఉంటాయి. ఈత కొలను కోసం కూడా ప్రతిపాదన సిద్ధమవుతోందని పీడీ గోపీకృష్ణ వివరించారు. రాబోయే రోజుల్లో విశ్వ విద్యాలయంలో క్రీడాపరంగా అన్ని రకాల ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు.



Junior Inter

STUDY PLAN

Zoology

In IPE, the Zoology Paper is for 60 marks. Out of the 60 marks, 20 marks are allocated for Very Short Answer Questions [VSAQ : 10 questions × 2 marks], 24 marks are allotted for Short Answer Questions [SAQ : 6 questions × 4 marks] and 16 marks for Long Answer Questions [LAQ : 2 questions × 8 marks]. The syllabus of Zoology is divided into 8 Units. Weightage (approximate) of Marks for each unit is given below:

S. No.	Unit	Marks Allocated
I	Diversity of Living World	06
II	Structural Organisation in Animals	10
III	Animal Diversity - I (Nonchordates)	06
IV	Animal Diversity - II (Chordates)	06
V	Locomotion and Reproduction in Protozoans	08
VI	Biology in Human Welfare	14
VII	*Periplaneta americana* (Type Study)	12
VIII	Ecology and Environment	14

- As there is no choice for VSAQ, all questions should be answered. To answer these questions, all topics are to be understood clearly, read thoroughly and remember the subject matter. Answer for these questions must be direct and brief. For example...

  Q. A person is suffering from bowel irregularity and abdominal pain. His stools contains blood and mucus. Based on these symptoms, name the disease and the causative organism.

Ans. a. Disease : Intestinal amoebiasis / Amoebic dysentery.

b. Causative organism: *Entamoeba histolytica*

- Eight SAQ will be given. One has to answer any six in 15-20 lines each. Some questions are related to drawing the diagram and labelling also. Answer for such one SAQ may not be in 20 lines and for some, it may be more than 20 lines. Hence, do not count the number of lines. Write the perfect and complete answer. If diagram is asked, draw it with a sharply pointed pencil and label the parts towards right side. If space is not sufficient, write on left side also. Generally diagrams are asked from the units II and VII.
- Regarding LAQ, three questions will be given. You have to answer any two which are familiar to you. Each answer should be in 45-60 lines. Illustrations are also necessary for these questions. This type of questions are selected from the units II, VI, VII and VIII.

Important...

- *Generally for IPE, the questions for public examination are selected from the list of questions given at the end of each unit of BIE / Telugu Akademi Text Book.*
- *While preparing a unit, first read LAQ. They cover some SAQ and VSAQ.*
- *Then read remaining SAQ. They cover some VSAQ. Then read the remaining VSAQ.*

Generally, the aim of a student joined in Intermediate Bi. P. group is to secure a seat in a reputed Medical College to study M.B.,B.S. or other allied Medical Course. To get a seat in M.B.,B.S. one has to face the National Eligibility Entrance Test (NEET) and secure a good rank. Hence, while preparing for Intermediate Public Examination (IPE), critical, analytical and planned study is required.

ప్రతిభ

Tips to tap good score...



Writer:
K. Sreeramulu
Subject Expert

Syllabus and Questions

I. Zoology - Diversity of Living World

- Generally a two marks question will be given from this unit from branches of Zoology, species, nomenclature etc.
- Four marks question is generally given from basic concepts of classification, species concept and biodiversity.

II. Structural Organisation in animals

- From the topics symmetry-types, body cavity-types two and four marks questions are common. From animal tissues, two and four marks, diagram related questions and sometimes eight marks question may be asked.

III. Animal Diversity - I


- This unit is related to the characters and classification of non-chordates. Two and four marks questions are asked from this unit.
- To study the characters, classification; characters of different classes and examples - one has to prepare tables with the help of your text book. Hence, it becomes easy to remember the features and examples.

IV. Animal Diversity - II


- From this unit two and four marks questions are asked from the characters, classification and examples of chordates.
- As in unit III, prepare tables with the help of your text book. So that it becomes easy to remember the things.

V. Locomotion and reproduction in protozoans

- Generally two and four marks questions will be given from this unit.
- Prepare tables regarding locomotory organelles and examples of protozoans and study them.
- Study the mechanisms of locomotion.
- Practice the diagrams of *Euglena* and *Paramoecium*.
- Read the transverse and longitudinal binary fission and definition of conjugation.



Euglena




Paramoecium

VI. Biology in Human welfare


- As more marks are allocated to this unit, concentrate much on this unit.
- Study the types of parasites, hosts, effects of parasites on their hosts thoroughly.
- Keep special attention on structure, life history and pathogenecity of *Entamoeba histolytica, Plasmodium, Ascaris* and *Wuchereria*.
- Also study the symptoms, causative organism and control of typhoid, Pneumonia, common cold and ring worm disease besides TDA abuse.
- All the three types of questions will be given in this unit.

VII. ***Periplaneta americana*** **(Cockroach)**

- This unit contains structure, locomotion and body systems of cockroach.
- From the body systems eight marks question may be asked.
- Practice all diagrams thoroughly for a four marks question.
- As this unit is also allocated by more marks, much attention is needed.



Salivary glands of Cockroach



Mouth parts of Cockroach

VIII. Ecology and Environment

- Like units VI and VII, for this unit also more marks are allotted. At the same time, quantity of subject matter is also more.
- As all the topics are related the activities going on around us, understanding these topics is very easy and interesting also.
- Different definitions, abiotic factors in ecosystem and their effects on organisms; population interactions, adaptations, food chains, food web, energy flow, nutrient cycles, pollution etc. need special attention.
- All the three types of questions will be given in this unit.
- While reading concentrate your mind on the Lesson. Victory is yours.

Remember...

- ✓ You have to read more and more. To acquire good knowledge on particular topics you have to read more. Make note of points of what you read. Because it's all about Latin and Greek terms and terminologies in Zoology.
- ✓ Get the latest edition of Zoology Text Book Published by the Telugu Akademi / Board of Intermediate Education for reference and thorough study of the topics.
- ✓ You have to practice a much. Write the answers again and again. It seems laborious and old fashioned but one advantage through practice is you can improve your writing skills and your writing speed increases.
- ✓ An important aspect in Zoology is diagrams. Diagrams are the key factors during your exam preparation. If you study a topic straight, you might not understand it, but with diagram, the same concept can understood well. And during exams, one method which would more appropriate is, draw the diagram first, you can explain the concept easily referring to the diagram, chances of missing the points will be less.
- ✓ Develop patience. Every concept cannot be easily understood. If any concept is taking more time, leave it and begin with easy one. It will build your confidence and you can take on the earlier concept with ease.
- ✓ Start preparing as early as possible. Do not wait till the end. Opening the book at the last moment makes you panic and results in great disappointment.

భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు

సంస్కరణలకు పూర్వం భారతదేశంలో వృద్ధిరేటు అల్పంగా, అసంతృప్తికరంగా ఉండేది. దీనికి కారణం ప్రభుత్వరంగ సంస్థల అసమర్థత, ప్రయివేటు రంగంపై నియంత్రణలు, విదేశీ మూలధనం, విదేశీ పెట్టుబడులపై ఉన్న ఆంక్షలు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో 1991 ప్రారంభంలో భారతదేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. 1980 దశకంలో భారత ప్రభుత్వం అమలు చేసిన సురక్షితంకాని స్థూల ఆర్థిక విధానాలే ఆర్థిక అసమతౌల్యానికి దారితీశాయి. 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 5.1 శాతంగా ఉన్న కోశలోటు 1990-91 నాటికి 7.8 శాతానికి చేరుకుంది. ఈ లోటు సర్దుబాటు కోసం ప్రభుత్వం దేశీయ రుణ సమీకరణ చేసింది. 1980-81 లో ఈ రుణం స్థూల దేశీయోత్పత్తిలో 30 శాతం కాగా, 1990-91 నాటికి 50 శాతానికి చేరింది. ఇంతేకాకుండా విదేశీ వ్యాపార చెల్లింపుల శేషపు కరెంట్ ఖాతా లోటు 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 1.39 శాతం లేదా 2 బిలియన్ డాలర్లు కాగా, 1990-91 నాటికి 3.9 శాతం లేదా 9.7 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ విపత్కర పరిణామాల కారణంగా భారత ప్రభుత్వ విదేశీ రుణం 1980-81 లో జీడీపీలో 12 శాతం ఉండగా, 1990-91 నాటికి 23 శాతానికి చేరింది. విదేశీ మారక నిధులు కేవలం ఒక వారానికి సరిపడే దిగుమతుల స్థాయికి పడిపోయాయి. ద్రవ్యోల్బణం 1980-81 లో 6.7 శాతం నమోదు కాగా 1990-91 నాటికి 10 శాతానికి చేరుకుంది. దీనికి తోడు 1990 ఆఖరి దశకంలో ఏర్పడిన గల్ఫ్ సంక్షోభం పెట్రోలు ధరల పెరుగుదలకు కారణమై ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్ర స్థాయికి చేర్చింది.

ఆర్థిక సంక్షోభాన్ని నివారించి అంతర్గత, బహిర్గత నమ్మకపు స్థాయిని నిలబెట్టుకోవడానికి అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావు, ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ చొరవతో 1991 లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టారు. అందుకే వీటిని 'రావు-మన్మోహన్ నమూనా' అని కూడా పిలుస్తారు. ఈ సంస్కరణల ఫలితంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థలో చెప్పుకోదగ్గ స్థాయిలో విధానపరమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం ప్రపంచస్థాయిలో దేశం శీఘ్రతర ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ (LPG) విధానాన్ని అమలు చేసింది.

ఆర్థిక సంస్కరణల లక్ష్యాలు

ఎ) కోశ లోటును, రెవెన్యూ లోటును తగ్గించడం.

బి) ప్రభుత్వరంగ పరిధిని తగ్గించి, ప్రయివేటు రంగానికి అప్పగించడం.

సి) పారిశ్రామిక లైసెన్సులు ఎత్తివేయడం.

డి) విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం, విదేశీ వ్యాపారంలో సుంకాలు, కోటాలు ఎత్తివేయడం.

ఇ) ఆర్థిక వృద్ధిరేటును పెంచడం.

ఎఫ్) సంపూర్ణ ఉద్యోగితను సాధించడానికి ఉపాధిని విస్తరించడం.

జి) పేద, ధనిక వర్గాల మధ్య వ్యత్యాసాలు తగ్గించడం.

హెచ్) దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభాను తగ్గించడం.

ఐ) ప్రాంతీయ అసమానతలు తగ్గించడం.

సంస్కరణల్లోని ముఖ్యాంశాలు

1980 వ దశకం మధ్యలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం విదేశీ వర్తకం, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, విదేశీ మూలధనంపై ఆంక్షలను సడలించడానికి ప్రయత్నించినప్పటికీ, పూర్తిస్థాయి సంస్కరణలు మాత్రం 1991 లోనే జరిగాయి. ఈ నూతన ఆర్థిక సంస్కరణలను రెండు విధాలుగా చెప్పవచ్చు. 1) స్వల్పకాలానికి సంబంధించిన స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు, 2) దీర్ఘకాలానికి సంబంధించిన నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు.

స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు

ఆర్థిక వ్యవస్థలో వెంటనే సర్దుబాటు చేసేందుకు ఉపయోగించిన ఈ చర్యలనే డిమాండ్ నిర్వహణ చర్యలు అంటారు. దీనిలో భాగంగా ద్రవ్య సప్లయ్‌ని తగ్గించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, కోశ సర్దుబాటు చర్యల్లో భాగంగా రాబడిని పెంచి, వ్యయాలను తగ్గించడం, విదేశీ చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు మూల్యహీనీకరణ లాంటి చర్యలను సూచించారు.

వీటిలో ప్రధానంగా పన్ను రాబడిని పెంచేందుకు 1991, 1998 లలో రాజా చెల్లయ్య కమిటీని, ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించేందుకు 2000 లో గీతాకృష్ణన్ కమిషన్‌ను నియమించారు. ఇవేకాకుండా పన్నేతర రాబడిని పెంచేందుకు నీటిపారుదల, విద్యుత్, రోడ్లు మొదలైన వాటిపై యూజర్ చార్జీలు విధించారు. కోశలోటును తగ్గించేందుకు భారత ప్రభుత్వం 2003 లో 'కోశ సంస్కరణల బడ్జెటరీ నిర్వహణ చట్టాన్ని' (FRBM) ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా అన్ని రాష్ట్రాలు రెవెన్యూ లోటును 2008–09 నాటికి 0 శాతానికి, కోశలోటును 3 శాతానికి తగ్గించగలగాలి. ఈవిధంగా తగ్గించిన రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుంది. విదేశీ వ్యాపార చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు 1991 జులై 1, 3 తేదీల్లో రెండు సార్లు మూల్యహీనీకరణ (18% నుంచి 19% మేరకు) చేశారు.

భారతదేశంలోని ఆర్థిక సంస్కరణలను మూడు ప్రతిపాదనలకు సంబంధించిన అంశంగా పరిగణించాలి. అవి: ప్రయివేటీకరణ, సరళీకృత విధానాల అమలు, ప్రపంచీకరణ. ప్రయివేటీకరణ - ప్రభుత్వరంగ సంస్థలు, విధులను ప్రయివేటు రంగపరం చేయడాన్ని తెలుపుతుంది. సరళీకృత విధానాలు - ప్రభుత్వ ఆంక్షలు, నియంత్రణలను సడలించి పారిశ్రామిక, ద్రవ్య, విత్త, విదేశీ విధానం, విదేశీ పెట్టుబడుల్లో ఉదార వైఖరిని పాటించడాన్ని వివరిస్తాయి. ప్రపంచీకరణ - మూలధనం, సాంకేతిక విజ్ఞానం, వస్తుసేవలు, శ్రామిక గమనశీలతపై ఆంక్షలను తొలగించి స్వేచ్ఛా విధానం ద్వారా 'విశ్వ గ్రామానికి' మార్గం సుగమం చేయడాన్ని సూచిస్తుంది.

ప్రతిభ

ప్రపంచీకరణ అంటే ఏమిటి...?

జనరల్ స్టడీస్

ఇండియన్ ఎకానమీ



రచయిత

సీహెచ్. వెంకట్ రెడ్డి

అసిస్టెంట్ ప్రొఫెసర్

నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు

ఇవి దీర్ఘ కాలానికి చెందినవి. సప్లయ్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించినవి. దీనిలో భాగంగానే భారత ప్రభుత్వం సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ అనే మూడు విధానాలను ప్రవేశ పెట్టడానికి కృషిచేసింది.

సరళీకరణ (Liberalisation)

ప్రభుత్వం నియంత్రిత, కేంద్రీకృత ఆర్థిక వ్యవస్థకు స్వేచ్ఛను కల్పించడాన్ని 'సరళీకరణ' అంటారు. అంటే ప్రభుత్వ జోక్యం తగ్గించి, మార్కెట్ శక్తులకు స్వేచ్ఛను కల్పించడం. లైసెన్సులు, పెట్టుబడి లాంటి విషయాల్లో సరళీకరణ వైపు మొగ్గుచూపారు. సంస్కరణలకు పూర్వం ఏ పరిశ్రమ స్థాపించాలన్నా ప్రభుత్వం నుంచి లైసెన్సులు పొందాల్సి వచ్చేది. కానీ, 1991 ఆర్థిక సంస్కరణల్లో భాగంగా, సరళీకరణ విధానం ద్వారా 18 రకాల పరిశ్రమలు మినహా మిగతా వాటికి లైసెన్సులు ఎత్తివేశారు. ప్రస్తుతం వీటి సంఖ్యను ఆల్కహాలు, సిగరెట్లు, ప్రమాదకర రసాయనాలు, రక్షణ పరికరాలు, పారిశ్రామిక పేలుడు పదార్థాల్లాంటి 5 పరిశ్రమలకు పరిమితం చేశారు.

విదేశీ పెట్టుబడులపై పరిమితిని సవరించారు. 49 శాతం అనే పరిమితిని ఎత్తివేశారు. చాలా పరిశ్రమల్లో 74 శాతం వరకు, కొన్ని గుర్తించిన పరిశ్రమల్లో 100 శాతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారు. గనులు, పోర్టులు, టూరిజం, తేయాకు, కాఫీ, రబ్బరు లాంటి తోట పంటలు, కొరియర్ సేవలు లాంటి వాటిలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించారు.

ఏకస్వామ్యాల నియంత్రణ చట్టం (MRTP) పరిశ్రమల స్థాపన, విస్తరణకు అవరోధంగా మారిందని గుర్తించి సరళీకరణలో భాగంగా దీన్ని సవరించారు. మౌలిక రంగాలను ప్రభుత్వ రంగానికి పరిమితం చేసి, ఇతర పరిశ్రమల్లో ప్రయివేటు పెట్టుబడులను ప్రోత్సహించారు. పారిశ్రామిక తీర్మానాల్లో పరిశ్రమలను అత్యంత ప్రభావితం చేసిన వాటిలో 1991, జులై 24 న ప్రవేశపెట్టిన తీర్మానం ప్రధానమైంది. ప్రపంచీకరణ భావాలు దీనిపై ప్రభావం చూపాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవడానికి విధానాలను సరళతరం చేశారు. 1991 నుంచి విదేశీ మారక నియంత్రణ చట్టాన్ని (FERA) సడలిస్తూ, విదేశాల్లో భారతీయులు జరిపే లావాదేవీల విషయంలో స్వేచ్ఛను పెంచారు. చివరకు FERA ను 1999 లో విదేశీ మారక నిర్వహణ చట్టం (FEMA) గా మార్చారు. FEMA ను 2000 జూన్ 1 నుంచి అమల్లోకి తెచ్చారు.

ప్రయివేటీకరణ (Privatisation)

గత రెండున్నర దశాబ్దాలుగా ఎంతో ప్రాచుర్యం పొందిన పదం ప్రయివేటీకరణ. దీనికి అర్థం ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేసే కార్యకలాపాల నుంచి ప్రభుత్వం వైదొలగి, మార్కెట్ వ్యవస్థను పటిష్టం చేయడం. పబ్లిక్ సంస్థల యాజమాన్యం, నిర్వహణ భారాన్ని ప్రయివేటుపరం చేసే ప్రయివేటీకరణ ప్రక్రియను 1969 లో ఆచార్య పీటర్ డ్రకర్ తన 'The Age of Discontinuity' లో ప్రస్తావించారు. 1980 లో మార్గరెట్ థాచర్ ఇంగ్లండ్‌లో పబ్లిక్ రంగ సంస్థలను ప్రయివేటు సంస్థలకు అప్పగించే ప్రక్రియ చేపట్టడంతో ఈ భావన ప్రాచుర్యంలోకి వచ్చింది.

1980 లలో మన దేశంలో కొన్ని రంగాల్లో ప్రయివేటీకరణ ప్రవేశ పెట్టినప్పటికీ ఆశించిన ఫలితాలనివ్వలేదు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ పరిణామాలు, దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం కారణంగా 1991 లో ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానం ప్రయివేటీకరణ ప్రక్రియకు పెద్దపీట వేసింది. పబ్లిక్‌రంగ సంస్థల యాజమాన్యం, ఆస్తులు ప్రయివేటుపరం చేయడం వల్ల సంస్థ యాజమాన్య సామర్థ్యం మెరుగుపడి, ఆర్థిక సమర్థత పెరుగుతుందన్న వాదం బలపడింది.

ప్రయివేటీకరణ ప్రక్రియను మన దేశంలో Disinvestment, ఇంగ్లండ్‌లో Denationalisation, ఆస్ట్రేలియాలో Prioritisations, బొలీవియాలో Industrial transition, బ్రెజిల్‌లో Destatisations, న్యూజిలాండ్‌లో Assets Sales Programme అనే భావనల ద్వారా అమలుచేస్తున్నారు.

1991 లో ప్రయివేటీకరణలో భాగంగా ప్రభుత్వానికి కేటాయించిన పరిశ్రమలను ప్రయివేటు రంగానికి అప్పగించారు. తద్వారా ప్రభుత్వ రంగానికి కేటాయించిన పరిశ్రమలను 8 కి తగ్గించారు. ప్రస్తుతం ఈ పరిశ్రమల సంఖ్యను 2 కి తగ్గించారు. అణుశక్తి, రైల్వే రవాణా మినహా మిగతా అన్ని పరిశ్రమలను ప్రయివేటు రంగంలో స్థాపించుకోవచ్చు.

ప్రయివేటీకరణలో భాగంగానే ప్రభుత్వరంగ సంస్థల్లోని పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని రూపొందించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రభుత్వానికి ఉన్న వాటాలను ప్రజలకు, సంస్థలకు, మ్యూచువల్ ఫండ్స్‌కు అమ్మివేయడాన్ని 'పెట్టుబడుల ఉపసంహరణ' (Disinvestment) అంటారు. వ్యూహాత్మకంకాని ప్రభుత్వరంగ సంస్థల్లో భారీగా పేరుకుపోయిన ప్రభుత్వ వనరులను సాంఘిక రంగం వైపు మళ్లించడం, మితిమీరుతున్న ప్రభుత్వ రుణ భారాన్ని తగ్గించే లక్ష్యంతో పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని ప్రవేశపెట్టారు. పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా వచ్చిన నిధులను 75 శాతం సాంఘిక సేవలపై, మిగిలిన 25 శాతం లాభాలు వచ్చే ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులు పెడతామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

ప్రభుత్వం అనుసరించే సరైన పెట్టుబడుల ఉపసంహరణ వ్యూహాన్ని సూచించమని ప్రొఫెసర్ రంగరాజన్ అధ్యక్షతన 1992 లో కమిటీని నియమించారు. అదేవిధంగా దీర్ఘకాలంలో ఉత్తమమైన పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమాన్ని సూచించేందుకు జి.వి.రామకృష్ణ అధ్యక్షతన 1996 లో పెట్టుబడుల ఉపసంహరణ కమిషన్‌ను నియమించారు. తర్వాత దీన్ని పునర్ వ్యవస్థీకరించి ఆర్.హెచ్.పాటిల్ అధ్యక్షతన కమిషన్‌ను నియమించారు. పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం 2000 లో పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది.

ప్రపంచీకరణ (Globalisation)

వస్తుసేవలు, మూలధనం, సాంకేతిక విజ్ఞానం, శ్రామికుల ప్రవాహానికి ఎలాంటి అవరోధాలు ఏర్పడకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను అనుసంధానం చేసే ప్రక్రియను ప్రపంచీకరణగా వ్యవహరిస్తారు. ప్రపంచీకరణ నాలుగు అంశాల పరిధిలో జరుగుతుంది.

ఎ) వాణిజ్య అవరోధాలు తగ్గించి, వివిధ దేశాల మధ్య వస్తుసేవల ప్రవాహానికి ఉన్న ఇబ్బందులను తొలగించడం.

బి) సాంకేతిక విజ్ఞాన ప్రవాహానికి అనుకూల వాతావరణాన్ని కల్పించడం.

సి) మూలధన ప్రవాహానికి అనుకూల వాతావరణం కల్పించడం.

డి) శ్రామిక గమనశీలతను పెంచడానికి అనుకూలంగా ప్రోత్సహించడం.

ఆచార్య జగదీశ్ భగవతి 'దేశ ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేసి వ్యాపారం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, స్వల్పకాల మూలధనం, మానవ వనరులు, సాంకేతిక విజ్ఞాన ప్రవాహాన్ని కొనసాగించడాన్ని స్వేచ్ఛా ఆర్థిక ప్రపంచీకరణ'గా నిర్వచించారు. 'దేశాల రాజకీయ సరిహద్దులను దాటి ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడమే ప్రపంచీకరణ' అని దీపక్ నాయర్ నిర్వచించారు.

ప్రపంచీకరణ లక్షణాలు

ఎ) అంతర్జాతీయ ద్రవ్య వ్యవహారాల్లో వేగవంతమైన వృద్ధి.

బి) వ్యాపార రంగంలో వృద్ధి వేగం సాధించడం, ప్రత్యేకించి బహుళజాతి సంస్థల వ్యాపార వృద్ధి.

సి) బహుళ జాతి సంస్థల ద్వారా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో పెరుగుదల.

డి) గ్లోబల్ మార్కెట్ల ఆవిర్భావం.

ఇ) రవాణా, కమ్యూనికేషన్ రంగాల శీఘ్రతర వృద్ధి వల్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించడం.

ప్రపంచీకరణ దిశగా చర్యలు

భారతదేశం ప్రపంచీకరణ దిశగా మూడు ముఖ్యమైన చర్యలను చేపట్టింది. i) రూపాయి బహిర్గత విలువ సవరణ, రూపాయి పరివర్తనం.

ii) దిగుమతుల సరళీకరణ.


iii) వివిధ దేశీయ ఉత్పత్తి రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం.

విదేశీ మారక ద్రవ్య మార్కెట్లో ప్రభుత్వ జోక్యం లేకుండా డిమాండ్, సప్లయ్ శక్తుల ద్వారా ద్రవ్యం విలువను నిర్ణయించడాన్ని ప్రపంచీకరణ ప్రక్రియలో అతి ముఖ్యమైన చర్యగా పరిగణిస్తున్నారు. 1991 లో నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాత రూపాయిని పరివర్తనం చేసే ప్రయత్నం జరిగింది. ఈ దిశగా భారత ప్రభుత్వం రెండు దశల్లో జులై 1, 3 తేదీల్లో రూపాయి విలువను 18-19 శాతం వరకు తగ్గించి, మూల్యహీనీకరణ చేసింది.

ఆ తర్వాత సంపూర్ణ పరివర్తనం (Full Convertability) లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నంలో పురోగమన చర్యలు చేపట్టింది. 1992-93 బడ్జెట్‌లో పాక్షిక పరివర్తనం ద్వారా ద్వంద్వ మారకరేటు విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ పద్ధతిలో 40 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను అధికార రేటు వద్ద, మిగిలిన 60 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద ఎగుమతిదారులు పరివర్తనం చేసుకున్నారు. 1993-94 బడ్జెట్‌లో వాణిజ్య ఖాతా లావాదేవీల ద్వారా పొందిన మారకపు ద్రవ్యాన్ని సంపూర్ణంగా (మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద) పరివర్తనం చేసుకునే అవకాశం కల్పించింది. 1994 ఆగస్టు 19 న వర్తమాన ఖాతా లావాదేవీలకు సంపూర్ణ పరివర్తనాన్ని ప్రవేశపెట్టింది.


హాయ్! బుజ్జీ!!


జీవితం అంటేనే పోరాటం, అది ఎప్పుడూ ధర్మం వైపునే ఉండాలి
– గౌతమ బుద్ధుడు



వడ్రంగి పిట్ట దాని ముక్కుతో చాలా వేగంగా చెట్టుకు రంధ్రం చేసేయగలదు. ఒక్క సెకెనులో అది ఏకంగా 20 సార్లు చెట్టుని పొడిచేయగలదంటే నమ్మగలరా?

కవలలేరి?





పదమూడేళ్ల పిల్లాడు... యోగా గురువయ్యాడు!

■ **ఎవరీ పిల్లాడు? మన పేజీలోకి ఎందుకొచ్చాడు?**

బోలెడు ఆసనాలు నేర్పించే యోగా గురువు. ఇంత వరకే అయితే చెప్పక్కర్లేదు. మన దగ్గర చిన్నారులు యోగా నేర్చుకోవడం మామూలే కావచ్చు. కానీ ఈ అబ్బాయిది మనదేశమే కాదు. అందుకే మన పేజీలోకి వచ్చాడు మరి.

■ **మరి పేరేంటీ? ఊరేంటీ?**

ఈ అబ్బాయి పేరు అడమ్ అవిన్. వయసు పదమూడేళ్లు. ఉండేది అమెరికా ఫ్లోరిడాలోని ఫోర్ట్ లాడెర్‌డేల్.

■ **అసలీ అబ్బాయి యోగా ఎక్కడ నేర్పిస్తాడు?**

పొద్దున్నే టీవీలో యోగా నేర్పించడం చూసే ఉంటారుగా. అలా ఈ పిల్లాడు కూడా ఇక్కడి 'చిల్డ్రన్స్ టెలివిజన్ నెట్‌వర్క్'లో చిన్నారులకు యోగాసనాలు చెబుతుంటాడు. ఈ కార్యక్రమానికి 'వుఫ్ శాంతి' అని పేరు కూడా పెట్టారు. పిల్లలకు బొమ్మలంటే తెగ ఇష్టం కదా... అందుకే అడమ్... పెద్ద కుక్కబొమ్మలాంటి దుస్తులు వేసుకుని టెడ్డీబేర్‌లా వస్తాడు. కెమెరా ముందు అక్కడున్న చిన్నారులకు రకరకాల ఆసనాలు నేర్పిస్తాడు. మంచి మంచి విషయాలు చెబుతుంటాడు. ప్రస్తుతం అక్కడ ప్రసారమయ్యే ఈ యోగా కార్యక్రమానికి ఆదరణ బాగా పెరిగిపోయిందట. అందుకే త్వరలో అమెరికా మొత్తం ప్రసారాలు చేయనున్నారు. ఫ్లోరిడాలో 'అతి చిన్న యోగా గురువు'గా పేరు తెచ్చేసుకుని ఫేస్‌బుక్‌లాంటి వాటిల్లో వేల మంది అభిమానుల్ని తెచ్చేసుకున్నాడీ బుల్లి గురువు. అంతేకాదూ... చిన్నారుల ఆసుపత్రులకు వెళ్లి వాళ్లు సంతోషంగా ఉండటానికి సరదాగా యోగాసనాలు నేర్పిస్తున్నాడట.

■ **ఇంతకీ అడమ్‌కీ యోగాపై ఆసక్తి ఎలా వచ్చింది?**

అడమ్ వాళ్ల తాతయ్య 'నువ్వు నవ్వితే ప్రపంచమూ నవ్వుతుంది', 'నవ్వుతూ కృతజ్ఞతలు చెప్పాలి', 'మంచిగా ఆలోచిస్తే మంచే జరుగుతుంది' అనే మూడు మంత్రాలు చెప్పాడట. వాటి ప్రాముఖ్యతను అందరికీ చెప్పడానికి ఈ అబ్బాయి యోగా నేర్చుకుని పిల్లలకు చెప్పడం మొదలుపెట్టాడట. అడమ్ వాళ్ల అమ్మ రాసిన 'మై గ్రాండ్-డాగ్ వజ్ ఎ యోగా ఇన్‌స్ట్రక్టర్' పుస్తకానికి ఈ బుల్లి గురువు బొమ్మ కూడా వేశాడు. అచ్చం ఆ బొమ్మ వేషంలోనే తయారై టీవీలో యోగా చెప్పేస్తున్నాడన్నమాట.

■ **మరి మనం చూడలేమా?**

చక్కగా చూడొచ్చు. యూట్యూబ్‌లో ఈ కార్యక్రమానికి చెందిన వీడియోలున్నాయి. ఇంకా... త్వరలోనే యాపిల్ టీవీ, అమెజాన్ ఫైర్ టీవీ స్టిక్, సామ్‌సంగ్ స్మార్ట్ టెలివిజన్‌ల్లో ఈ యోగా గురువు కనిపించబోతున్నాడట.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quip = ఎగతాళి
- మాతృక = అసలు గ్రంథం

నవ్వుల జల్లులు!



బిట్టు: అక్కా! కంచంలో భోజనంతో పాటు రెండు స్పూన్లు కూడా వేశావెందుకు?

అక్క: నువ్వే కదరా రెండు స్పూన్లు నెయ్యి వెయ్యమన్నావు!

– *డి. శ్రీలత*, హైదరాబాద్

....

తల్లి: చింటూ! బొంబాయి రవ్వ తీసుకురా ఉప్మా చేసి పెడతా...

చింటు: ఇప్పుడు నేనొక్కడినే బొంబాయి వరకూ ఎలా వెళతానమ్మా!


– *మా.శ్రీ. రాజు*, పాల్వంచ

చిలిపి ప్రశ్న

తెల్లకోడిపుంజు గుడ్డు ఏ రంగులో ఉంటుంది?

– *ఆర్. శ్యామల*, హైదరాబాద్

దారేది?



సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

2			4					
		6			7			3
	7	3	8	6		4		
4	2				1		3	
3				9				7
	6		2				9	8
		4		2	5	3	1	
6			3			5		
					4			2


రాయగలరా?

ఆధారాలతో ఆంగ్ల పదాలు రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ పదం వస్తుంది

ఆధారాలు:
1. హంస 2. కోతి
3. ఎలుక 4. పాము
5. గుడ్లగూబ 6. గాడిద

ప్రశ్న: హరికేన్, టైఫూన్, సైక్లోన్, తుపాన్‌ల మధ్య తేడాలేమైనా ఉన్నాయా?

– *టి. రజని*, దేవరపల్లి



హరికేన్, తుపాన్‌ల మధ్య తేడాలేంటి?

జవాబు: ఇవన్నీ కూడా... మెల్లగా వీచే గాలిలో ఒక్కసారిగా మార్పులు రావడం ద్వారా గాలి వేగం మోతాదు పెరిగిపోవటం వల్ల తలెత్తే భారీ ప్రకృతి వైపరిత్యాలే. ఇవి పరిసరాల్ని నాగరిక జీవనాన్ని అతలాకుతలం చేస్తాయి. అయితే హరికేన్‌లు, టైఫూన్‌ల మధ్య తేడాని సాధారణంగా గాలి వేగాన్ని బట్టి విడమరుస్తారు. గాలివేగం గంటకు వంద కిలోమీటర్లను మించితే అది హరికేన్. గాలివేగం అంతకన్నా తక్కువగా ఉన్నట్లయితే టైఫూన్లు అంటారు. సైక్లోన్లు అంటే సముద్ర ఉపరితలంలో అల్పపీడన ద్రోణులు ఏర్పడ్డప్పుడు.... గాలి భూభాగం నుంచి సముద్రంలోకి వెళ్లి అక్కడ నీటి ఆవిరిని నింపుకుని తిరిగి తీర ప్రాంతాలకు చేరి ఉధృతమైన వర్షపాతానికి దారి తీస్తుంది. బంగాళాఖాతం, హిందూ మహా సముద్రాల్లో ఇలాంటి ద్రోణులు ఎక్కువగా ఏర్పడుతుంటాయి. గాలిలో పీడనాలు మారినా లేదా సైక్లోన్ల ద్వారా పెనుగాలులు వీచినట్లయితే వాటిని తుపాన్లు అంటుంటారు. శాస్త్రీయంగా ఈ నాల్గింటి మధ్య కచ్చితమైన వ్యత్యాసం లేదు. అమెరికా, మధ్య అమెరికా ప్రజలు అన్ని రకాల గాలి దుమారాల్నీ హరికేన్‌లు, టైఫూన్లు అంటుంటారు. ఆసియాలోని మనం వీటిని తుపానులు, సైక్లోన్‌లు అంటాం.

– *ప్రొ॥ ఎ. రామచంద్రయ్య*, నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

జవాబులు: రాయగలరా: 1.Swan 2.Monkey 3.Rat 4.Snake 5.Owl 6.Donkey రంగు గళ్లలోని పదం: Season
a, c చిలిపిప్రశ్న: [illegible]

సుడోకు:

2	5	1	4	3	9	7	8	6
8	4	6	1	5	7	9	2	3
9	7	3	8	6	2	4	5	1
4	2	9	7	8	1	6	3	5
3	1	8	5	9	6	2	4	7
5	6	7	2	4	3	1	9	8
7	8	4	6	2	5	3	1	9
6	9	2	3	1	8	5	7	4
1	3	5	9	7	4	8	6	2

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

మూఢ నమ్మకాలు విశ్వసించవద్దు

హవేలిఘణపూర్: మండల పరిధిలోని కూచన్‌పల్లి, హవేలిఘణపూర్, బూర్గుపల్లి, సర్దన గ్రామాల్లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో మెదక్ జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు శాస్త్రీయ విజ్ఞానం పెంపొందించేందుకు రాష్ట్ర స్థాయి ఇంద్రజాలికులతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు నాగభూషణం మాట్లాడుతూ మూఢనమ్మకాలను విశ్వసించవద్దని అన్నారు. ఏ విషయాన్నయినా గుడ్డిగా నమ్మకుండా దానికి గల కారణలను తెలుసుకునేందుకు ప్రయత్నించాలని సూచించారు. కార్యక్రమంలో ఇంద్రజాలికులు పలు ప్రదర్శనలు చేసి వాటి వెనక రహస్యాలను విద్యార్థులకు వివరించారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఇంద్రజాలికుడు

ఇంటి బాట పట్టిన వ్యవసాయ విద్యార్థులు

హత్నూర: హత్నూర మండలం తుర్కలఖానాపూర్ గ్రామ శివారుల్లోని రత్నపురి వ్యవసాయ పాలిటెక్నిక్‌లో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న అనకాపల్లి సహస్ర(17) రెండు రోజులక్రితం వసతిగృహంలో ఆత్మహత్య చేసుకోవడంతో సహ విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో మొత్తం 920 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అందులో 270 మంది వసతి గృహంలో ఉంటున్నారు. వీరిలో 190 మంది అబ్బాయిలు, 72 మంది అమ్మాయిలు ఉన్నారు. సహ విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడటంతో వసతి గృహంలో ఉంటున్న బాలికలు ఇంటిముఖం పట్టారు. ఇక్కడ జరిగిన ఘటనతో తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఇంటికి తీసుకుపోవడంతో అమ్మాయిలు ఉంటున్న కేంద్రం మూతపడింది. ఈ విషయమై ఏవో భిక్షపతి మాట్లాడుతూ విద్యార్థులు భయపడుతుండడంతో తామే తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి వారం రోజుల పాటు ఇంటికి పంపించామని చెప్పారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** శతక శంఖారావం ముగింపు మహోత్సవం... 06-30: **అన్నదాత,** 07-00: **ఈటీవీ న్యూస్,** 07-30: **శుభమస్తు:** విద్యాగణపతి ప్రత్యేకత ఏమిటి? వ్యాపారం పెరగడానికి గణేశ శ్రీవాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: **టాలీవుడ్ టైమ్,** 09-00: **ఈనాడు సినిమా: పాడుతా తీయగా...** (వినీత్, హీరా).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమఘుమలు 'వంకాయ బజ్జీ కూర', మీచేతి వంట 'పెసల పులావ్', 'మేథి క్యారెట్ ఫ్రై', జస్ట్ ఎ మినిట్ 'బేసిన్ బర్ఫీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్-2** (రిపీట్), 05-30: **ఆడాళ్ళా మజాకా:** రావులపాలెం అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో..., 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్,** 09-30: **జబర్దస్త్:** మనసారా నవ్వుకోవడానికి మంచి సమయం..., 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డిజె రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డిజె
10:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మిస్ 420 (అశ్విని నాచప్ప, రాజ్‌కుమార్), 10-00: మార్నింగ్ షో: రాధా కల్యాణం (రాధిక, చంద్రమోహన్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: పోకిరి రాజా (వెంకటేశ్, రోజా), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఖబడ్దార్ (సాయికుమార్, భావన), రాత్రి: 7-00: ఫస్ట్ షో: బుద్ధిమంతుడు (ఏఎన్నార్), 10-00: యువ దర్శకుడు హను రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఎగ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ చికెన్ నగ్గెట్స్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – చిట్టి చెగోడీలు & పులిహోర, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – స్వీట్ పన్నీర్ బుర్జీ, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – డైజెస్టివ్ డ్రింక్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - గన్ పౌడర్ & ఇడ్లీ, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - డ్రై ఫ్రూట్స్ సుజీయాం, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – రామ్ లడ్డూ, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బ్రేక్‌ఫాస్ట్ ఉప్మా, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ప్రాన్స్ అండ్ బేబీకార్న్ కట్‌లెట్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మిక్స్డ్ క్యూసైన్) – లాంబ్ స్కివర్స్ & జింజర్ గార్లిక్ ఆసియన్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - చికెన్ మిర్చి బజ్జీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – కోల్హాపూరి పన్నీర్, మ.2.30: చోటా షెఫ్ – చికెన్ చీజ్, మ.5.15: స్నాక్స్ - పన్నీర్ చీజ్ తవ రోటీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360^0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **లాలిజో పాపాయి, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధివినాయక స్వామి మందిరం, ప్రభాదేవి, ముంబయి, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^0, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360^0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ **అష్టవినాయక దర్శనం, మహారాష్ట్ర, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **లాలిజో పాపాయి,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^0, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 31-08-2017

SVBC – **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాధం + శ్రీనివాస గద్యం + లక్ష్మీనరసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - కర్నాటక, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం అశ్వమేధపర్వం.

భక్తి TV – **ఉదయం:** 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శ్రీగణేశస్తోత్రం, 05-30 సాయి గీతామృతం, 06-00 సద్గురు స్తోత్రం, 07-00 భక్తివిశేషాలు, **రాత్రి:** 07-30 అమృతకలశం, 08-00 మహాగణపతిం(లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై..జై..గణేశా., 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు – **ఉదయం:** 07-30 శుభమస్తు, 08-00 సినిమా: త్రిపుర, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణ ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా:పంచాక్షరి.

మా – **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: రాజా రాణి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: అందరివాడు, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

జెమిని – **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ఇంగ్లీష్ పెళ్లాం ఈస్ట్ గోదావరి మొగుడు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: వీడే, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 09-30 సినిమా: జేమ్స్‌బాండ్.

పత్తిలో తెగుళ్ల నివారణ

మన రాష్ట్రంలో అత్యధిక విస్తీర్ణంలో సాగవుతున్న పంట పత్తి. దిగుబడులను ప్రభావితం చేసే చీడపీడలను సకాలంలో గుర్తించి సమగ్ర సస్యరక్షణ చర్యలను పాటిస్తేనే ఆశించిన లాభాలు వస్తాయని నర్సంపేట వ్యవసాయ సహాయ సంచాలకుడు తోట శ్రీనివాసరావు తెలిపారు.

బ్యాక్టీరియా నల్లమచ్చల తెగులు: ఈ తెగులు మొక్క వివిధ దశలలో వివిధ రూపాలలో కన్పిస్తుంది. ముందుగా ఆకులపై కోణాకారంలో నూనె రంగు మచ్చలు ఏర్పడి తర్వాత నల్లగా మారి మూడో దశలో ఆకుల ఈనెల ద్వారా తెగులు వ్యాపించి నల్లగా మారుతుంది. తెగులు ఉధృతి ఎక్కువైతే కొమ్మలకు కూడా వ్యాపించి కొమ్మలు నల్లగా మారి ఎండిపోతాయి. దీన్నే బ్లాక్ ఆర్మ్ అని పిలుస్తారు. ఈ తెగులు పూలకు, కాయలకు సోకినప్పుడు పరిపక్వం చెందకుండానే పండి రాలిపోతాయి.

నివారణ చర్యలు: తెగులు సోకిన మొక్కల భాగాలను తీసి నాశనం చేయాలి. కిలో విత్తనానికి 10 గ్రా. సూడోమోనాస్ ఫ్లోరిసెన్స్‌తో విత్తనశుద్ధి చేయాలి. ఉధృతిని బట్టి 3, 4 సార్లు 15 రోజుల వ్యవధిలో 10 లీటర్ల నీటికి పౌషామైసిన్ లేదా ప్లాంటామైసిన్ 1 గ్రా. కాపరాక్సీక్లోరైడ్ 30 గ్రా. కలిపి పిచికారి చేయాలి.


ఆకుపై బ్యాక్టీరియా తెగులు మచ్చలు

వేరుకుళ్లు తెగులు: భూమిలో తేమ అధికంగా ఉన్నప్పుడు ఈ తెగులు అన్ని దశల్లో కనపడుతుంది. అర్ధంతరంగా మొక్క ఎండిపోవడం ఈ తెగులు లక్షణం. ఒక్క రోజులోనే మొక్క ఎండిపోతుంది. తెగులు సోకిన మొక్కలు గుంపులు గుంపులుగా ఎండిపోతాయి. మొక్కలోని అన్ని భాగాలు పైనుంచి కిందకు వాడిపోయి వేలాడుతూ ఉంటాయి. తెగులు సోకిన మొక్కలను తేలికగా పీకేయవచ్చు. ఎదిగిన మొక్కలు వాడిపోయి పసుపుబారి రాలిపోతాయి.

నివారణ చర్యలు: పంటమార్పిడి పాటించాలి. తెగులు సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి. కిలో విత్తనానికి 2 గ్రా. కార్బండిజమ్ లేదా 10 గ్రా. ట్రైకోడెర్మావిడితో విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. కాపరాక్సీక్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. సిఫార్సు మేరకు పొటాష్ ఎరువులు వేయాలి.

వడలు తెగులు: ఈ తెగులు పత్తి అన్ని దశల్లో కన్పిస్తుంది. ఎదిగిన మొక్కలలో పుష్పించే దశలో ఈ తెగులు ఎక్కువగా ఉంటుంది. తెగులు సోకిన మొక్కలు ఆకులు వాడిపోయి, ఈనెల మధ్య భాగం పసుపురంగుకు మారుతుంది. ఆ తర్వాత ఎర్రబారుతుంది. కాండాన్ని చీల్చి చూస్తే నల్లని బూజుతో చారలు కన్పిస్తాయి.

నివారణ చర్యలు: పంటమార్పిడి చేయాలి. తెగులు సోకిన మొక్కలను పీకేయాలి. సిఫారసు చేసిన మోతాదులో పొటాష్ ఎరువులను వాడాలి. కిలో విత్తనానికి 2 గ్రా. కార్బండిజమ్ లేదా 10 గ్రా. ట్రైకోడెర్మావిడితో విత్తనశుద్ధి చేయాలి. కాపరాక్సీక్లోరైడ్ 3 గ్రా. లేదా కార్బండిజమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి తెగులు సోకిన మొక్కల మొదళ్ల చుట్టూ తడపాలి.

– న్యూస్‌టుడే, ఖానాపురం

వరిలో జింకు లోపం

వివిధ ప్రాంతాల్లో సాగుచేస్తున్న పైర్లలో ప్రస్తుతం జింకు ధాతులోపం కనపడుతోంది. నల్లరేగడి నేలలు, క్షారభూములు, సున్నం అధికంగా ఉన్ననేలలు, మురుగునీరు నిల్వఉండే భూములు, వరుసగా వరిపంట సాగుచేసే నేలల్లో జింకు లోపం ఉంటుంది. ఈ లోపాన్ని సకాలంలో గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలి.

లక్షణాలు: జింకులోపం ఉన్న వరిలో పైనుంచి 3 లేదా 4 ఆకులో స్పష్టంగా కనిపిస్తుంది. మధ్యఈనె ఆకుపచ్చ రంగును కోల్పోయి పసుపు వర్ణంగా మారి ఆకు చివర్లు మామూలు ఆకుపచ్చ రంగులోనే ఉంటాయి. ఒకోసారి ఈ లక్షణాలు నాటిన 2-4 వారాల మధ్య కనిపిస్తాయి. ఆకు చివర్లలో మధ్య ఈనెకు ఇరుపక్కల తుప్పు లేక ముదురు ఇటుక రంగులాంటి చిన్న మచ్చలు కనిపించవచ్చు. ఈ మచ్చలన్నీ కలిసిపోయి ఆకంతా వ్యాపించవచ్చు. ఈ లక్షణం దుబ్బుల మొదళ్లలోని ముదురు ఆకులమీద సాధారణంగా కనిపిస్తుంది. మురుగునీరు పారుదల లేని భూముల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. జింకులోపం ఉన్న ఆకులు చిన్నవిగా, నూలు కండెల ఆకారం కలిగి పెళుసుగా ఉండి, వంచగానే శబ్దంచేస్తూ విరిగిపోతాయి.

నివారణ: ప్రతి మూడు పైర్లకు ఎకరానికి 20 కిలోల జింకు సల్ఫేటును నాటేముందు వేసి జింకులోపాన్ని నివారించవచ్చు. చవుడు భూముల్లో ఎకరానికి 40 కిలోల జింకు సల్ఫేటు వేయాలి. జింకులోపం పైరుమీద గమనించగానే 2 గ్రా. జింకు సల్ఫేట్‌ను లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో 2,3 సార్లు పిచికారీ చేయాలి.

శతశాతం శౌచాలయాల నిర్మాణం పూర్తి చేయాలి

వెల్దుర్తి: సెప్టెంబరు 10వ తేదీలోగా వందశాతం శౌచాలయాల నిర్మాణం పూర్తి చేయాలని, ఈ విషయంలో అధికారులెవరూ నిర్లక్ష్యం వహించవద్దని జిల్లా కలెక్టర్ భారతి హోళికెరి అన్నారు. బుధవారం వెల్దుర్తి ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ హరితహారం, వందశాతం మరుగుదొడ్ల నిర్మాణంపై జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. గ్రామాలవారీగా ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల సర్పంచులతో నిర్వహించిన ఈ సమావేశంలో గ్రామాలవారీగా మరుగుదొడ్ల లక్ష్యం, ఎన్ని నిర్మించారు తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితిలో నిర్దేశిత గడువులోగా లక్ష్యం పూర్తి చేయాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి స్థలం లేనివారికి ప్రభుత్వ స్థలంలో నిర్మించి అప్పగించాలని పేర్కొన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి ముందుకురాని వారిపై చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. హరితహారం అమలు తీరుపై కూడా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఏఏ గ్రామాల్లో ఎన్ని మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఎన్ని మొక్కలు నాటారు. ఎన్ని మొక్కలకు జియో ట్యాంగింగ్ చేశారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. లక్ష్యం మేరకు మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి చేయాలని, వెనువెంటనే జియో ట్యాంగింగ్ చేయాలని సూచించారు. వర్షాలు కురిసినప్పుడు తప్పకుండా మొక్కలు నాటించాలన్నారు. అలాగే గ్రీన్ బ్రిగేడియర్లను నియమించాలని సూచించారు. తూతూ మంత్రంగా ఎవరివో పేర్లు రాసి గ్రీన్ బ్రిగేడియర్ల నియామకం పూర్తి చేస్తే బాగుండదని, తప్పకుండా నియామకం అయినవారికి సమాచారం అందించడంతో పాటు పనిచేసే వారికే బాధ్యతలను అప్పగించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల ఆవరణల్లో తప్పకుండా మొక్కలు నాటించాలన్నారు. అటవీ ప్రాంతాల్లో మొక్కలు నాటడానికి అనుమతి వచ్చినందున స్థల సమస్య ఉండదని అన్నారు. హరితహారం, శౌచాలయాల సమాచారం సరిగా ఇవ్వని క్షేత్ర సహాయకులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనిచేసే ఉద్దేశం లేకపోతే ఇంటికి వెళ్లండి, ఇతరులతో పని చేయించుకుంటామని అన్నారు. రాష్ట్రంలో ఇతర జిల్లాల కంటే మనమేం తక్కువ కాదని, ప్రభుత్వ పథకాలను అమలు చేసి సత్తా చాటుదామని ఉత్సాహపరిచారు. సమావేశంలో వెల్దుర్తి, మాసాయిపేట, మెల్లూరు సర్పంచులు మోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పుష్పమ్మ, తూప్రాన్ ఆర్డీవో మధు, మండల ప్రత్యేక అధికారి కృష్ణన్, తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, ఏపీవో శ్వేత, గిర్దావర్ రమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు పూల మొక్కను బహూకరిస్తున్న మండల ప్రత్యేక అధికారి ప్రదీప్‌రెడ్డి, ఎంపీడీవో కృష్ణన్

హరితవనంగా తీర్చిదిద్దాలి

మనోహరాబాద్, న్యూస్‌టుడే: మెదక్ జిల్లాను హరితవనంలా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని జిల్లా పాలనాధికారి భారతిహోళికెరి అన్నారు. మనోహరాబాద్ మండలంలో చేపట్టిన ఒకే రోజు 1.21 లక్షల మొక్కలు నాటే కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై జీడిపల్లిలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. గ్రామాలు ప్రగతికి పునాదులని, ప్రతి గ్రామం సర్వతోముఖాభివృద్ధి చెందిన నాడే రాష్ట్రం, దేశం పురోగతి చెందుతుందని అభిప్రాయపడ్డారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రతిఒక్కరు మొక్కలు నాటడం అలవాటుగా మార్చుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 80 లక్షల వరకు మొక్కలు నాటినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఎలక్షన్‌రెడ్డితో కలిసి చెట్లగౌరారంలోని అటవీ భూముల్లో, జీడిపల్లి వైకుంఠధామంలో, ప్రధాన రహదారి వెంట మొక్కలు నాటారు. అనంతరం గ్రామ ప్రజలు, అతిథులతో ఎంపీడీవో శ్రీనివాసరావు హరితహారం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రాగం పుష్పారాణి, మండల ప్రత్యేకాధికారి కోటాజీ, జడ్పీటీసీ సుమన, తూప్రాన్ ఆర్డీవో మధు, తహసిల్దార్ నజీబ్‌అహ్మద్, ఎంపీటీసీ లక్ష్మినర్సింలుగౌడ్, మండల తెరాస అధ్యక్షుడు శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

జీడిపల్లిపై ప్రశంసల వర్షం

హరితహారంలో భాగంగా మొక్కలు నాటేందుకు జీడిపల్లికి వచ్చిన జిల్లా పాలనాధికారి భారతి ఆ గ్రామస్థులను, సర్పంచి పుష్పారాణిని అభినందించారు. పచ్చని స్వాగతతోరణంతో గ్రామం చూడచక్కగా ఉందన్నారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామస్థులు ఇలాగే ఐక్యతతో అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.



ఈ-గణేశ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

ఇష్టపడి చదవాలి

మెదక్ కలెక్టరేట్: విద్యార్థులు ఇష్టపడి బడికి వచ్చినప్పుడే శ్రద్ధగా చదువుకుంటారని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అలాంటి వాతావరణం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పాలనాధికారి భారతిహోళికెరి తెలిపారు. బుధవారం పట్టణంలోని గురుకుల బాలికల పాఠశాలలో స్కైపై గణేశ సెల్ఫీ పోటీలను పాలనాధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా పాఠశాలల్లో వాతావరణం కల్పించేందుకు జిల్లా పాలనాయంత్రాంగం కసరత్తు చేస్తుందన్నారు. ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక పద్ధతుల ద్వారా వివిధ రకాల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా స్కైపై గణేశ సెల్ఫీ పోటీలను ప్రవేశపెట్టామని పేర్కొన్నారు. విద్యార్థులు సినిమాఛానళ్ల కంటే కార్టూన్ ఛానళ్లపై ఎక్కువ దృష్టి సారిస్తారని, అందుకోసమే వారికి ఈ పోటీలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాలో లక్ష మంది విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నామని, ప్రతిభ కనబర్చిన ఐదుగురికి ట్యాబ్ అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఈవో సరోజినిదేవి, జిల్లా సైన్స్‌అధికారి రాజిరెడ్డి పాల్గొన్నారు.

జాతీయ రూర్బన్ మిషన్‌కు పాపన్నపేట ఎంపిక



మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి ఎంపీడీవో రాంబాబు

పాపన్నపేట: పల్లెలకు పట్టణ కాంతులు దిద్దేందుకు స్మార్ట్ సిటీల తరహాలో కేంద్రం స్మార్ట్ విలేజ్‌ల అభివృద్ధికి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జాతీయ రూర్బన్ మిషన్‌ను చేపట్టింది. ఈ పథకానికి పాపన్నపేట మండలం ఎంపికైంది. ఈ నేపథ్యంలో బుధవారం బడ్జెట్‌ను ఏఏ రంగాలకు ఉపయోగించాలనే అంశాలపై వివిధ శాఖల అధికారులు, మండల ప్రజాప్రతినిధులతో స్థానిక ప్రజాపరిషత్తు కార్యాలయంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ స్థానిక వనరులను సద్వినియోగం చేసుకొని గ్రామ సమూహాలను అభివృద్ధి పరచుకోవడంతో పాటు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. రూ.32 కోట్లు దశలవారీగా వెచ్చించనున్నారని, పల్లె వాతావరణం ఉన్న ప్రాంతాలకే ఈ పథకం వర్తిస్తుందన్నారు. పాపన్నపేట మండలంలోని 23 గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందనున్నాయన్నారు. ప్రతి గ్రామంలో సర్వే నిర్వహిస్తారని, సర్వేలో భాగంగా 22 అంశాలపై వివరాలు సేకరిస్తారన్నారు. రూర్బన్ మిషన్ అమలుకు జిల్లా స్థాయిలో ఛైర్‌పర్సన్‌గా కలెక్టర్, కన్వీనర్‌గా డీఆర్డీవో పీడీ, గ్రామాల సర్పంచులు సభ్యులుగా ఉంటారన్నారు. తాగునీరు మినహా ఇతర అభివృద్ధి పనులకు ఈ పథకం ద్వారా నిధులు కేటాయించనున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పవిత్రదుర్గయ్య, తహసీల్దార్ రాములు, వివిధ శాఖల ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

నవభారత నిర్మాణమే లక్ష్యం

న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్: నవభారత నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఐఐటీ విద్యార్థులు ప్రతినబూనారు. మండల కేంద్రమైన కంది శివారులోని ఐఐటీ హైదరాబాద్‌లో బుధవారం కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ విభాగం ఆధ్వర్యంలో 'సంకల్ప్ సే సిద్ధి', 'ఏ ఇండియా కా టైం హై' పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. క్విట్ ఇండియా ఉద్యమానికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మంతన్ పేరిట నిర్వహించిన సదస్సులో నవ భారత్ నిర్మాణంపై చర్చలు జరిగాయి. విద్యార్థులు, ఆచార్యులు ఇందులో భాగస్వాములయ్యారు. విద్యార్థులు తాము ఏమి కోరుకుంటున్నారో, దేశహితం కోరుతూ సూచనలు చేశారు. ఆచార్యులు కూడా చర్చలో భాగంగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. దేశంలో ప్రస్తుతం ఉన్న సమస్యలు, సాంకేతిక పరిష్కారాలు అన్న అంశంపై చర్చ ఆసక్తికరంగా సాగింది. సదస్సును ఉద్దేశించి ఐఐటీ డైరెక్టర్ యు.బి. దేశాయ్ మాట్లాడుతూ నవభారత్ కోసం విద్యార్థులు ఇప్పటి నుంచే ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇందుకు అనుగుణంగా వినియోగించేందుకు పరిశోధనలు జరగాలని సూచించారు. కార్యక్రమంలో హైదరాబాద్ నుంచి వచ్చిన రాక్‌బ్యాండ్ కళాకారులు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు.



రాక్‌బ్యాండ్‌లో గీతాలను ఆలపిస్తున్న కళాకారులు

కోమటిబండను సందర్శించిన ఇంజినీర్లు

గజ్వేల్, న్యూస్‌టుడే: గజ్వేల్ మండలం కోమటిబండలో నిర్మించిన మిషన్‌భగీరథ పథకాన్ని మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్ల బృందం బుధవారం పరిశీలించింది. ప్రజల దాహార్తికి శాశ్వత పరిష్కారంగా ఇక్కడ అమలుచేస్తున్న పథకం తీరుతెన్నులను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. అకుపచ్చని వర్ణంతో ఆహ్లాదాన్ని పంచుతున్న కొండ పరిసరాలలో కలియదిరిగి, ఫొటోలు దిగుతూ గడిపారు. మధ్యప్రదేశ్‌లో కూడా ఈ తరహా పథకం అమలుచేసేందుకే అధ్యయనం కోసం ఇక్కడికి వచ్చినట్టు తెలిపారు.